
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 29, నవంబర్ 2024 16 పేజీలు

## సంక్షేమ హాస్టల్స్‌లో ప్రతి రోజు ఆహారాన్ని పరిశీలన చేయాలి




16లో.. కలెక్టర్ తేజాస్ నంద్ లాల్

# భారమైన బడి బ్యాగు

- పిల్లల ఆరోగ్యం పై ప్రభావం చూపనున్న బరువు
- అమలుకు నోచని నో బ్యాగ్ డే
- బ్యాగు బరువు నిర్ణయించిన నూతన జాతీయ విద్యా విధానం
- బుట్ట దాఖలైన ఎస్ఎంసి సభ్యుల సూచనలు





ప్రభాతవార్త, సూర్యాపేట: విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వము ఎన్నో కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. మౌలిక సదుపాయాల కల్పనకు మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద లక్షలాది రూపాయలు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ పంపిణీ చేస్తున్నారు. పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేస్తున్నారు. పక్క భవనాల నిర్మాణానికి..

2 లో..

## అక్రమ మద్యం తయారీకి కేరాఫ్‌గా రామన్నపేట సర్కిల్..!



2 లో..

- అవుననే అంటున్నారు.. ఈ ప్రాంత మద్యం ప్రియులు
- బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న అధికారులు
- అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తూ వాటాలు పంచుకుంటున్న వైనం
- దిక్కున్నచోట చెప్పుకోండంటున్న వైన్స్ నిర్వాహకులు
- కుర్చీ వీడని అబ్కారీ శాఖ సర్కిల్ అధికారులు

ప్రభాతవార్త ,చౌటుప్పల్/ సంస్థాన్‌నారాయణపురం/రామన్నపేట : ఎవ్వరికి ఇచ్చే మామూళ్లు వారికి ఇస్తున్నాం.. తమను ఎవ్వరు ఏమి చేయలేరన్న ధీమాతో కొంత మంది మద్యం షాపుల నిర్వాహకులు బరితెగించి అక్రమ కల్తీ మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తున్నారు. గత కొంత కాలంగా రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నిర్వహిస్తున్న వైన్ షాపు నిర్వాహకుల్లో కొంత మంది వ్యక్తులు ఖరీదైన మద్యం సీసాల దక్కా మూతలను అనుమానం రాకుండా తొలగిస్తూ తక్కువ ధరల్లో లభించే చీప్ లిక్కర్, నీళ్లను కలుపుతూ రెండు చేతులా మద్యం ప్రియులను అందిన కాడికి దోచుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.



2 లో..

## ధీమా ఇవ్వని భీమా..

- పైసలు లేక అందని పరిహారం
- మృతుల కుటుంబాలకు తప్పని ఎదురుచూపులు
- దశ దినకర్మలోపే ప్రభుత్వం నుంచి అందాల్సిన ఎక్స్‌గ్రేషియా గడిచిపోతున్నా చెల్లింపులో తీవ్ర జాప్యం

భువనగిరి, ప్రభాతవార్త : విపత్కర పరిస్థితుల్లో మరణించిన రైతు కుటుంబాలను హక్కున చేర్చుకోవడానికి గత ప్రభుత్వం రైతు భీమా పథకానికి శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి గత కొంతకాలంగా నిధుల లేమితో బాధిత కుటుంబాల దరికి పరిహారం సకాలంలో చేరడం లేదు. కుటం భూమి ఉండి 59 సంవత్సరాల లోపు సాధారణ మరణం పొందిన ప్రతి రైతు కుటుంబానికి రూ.5లక్షల చొప్పున భీమా పరిహారం చెల్లించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకానికి..

# భారమైన బడి బ్యాగు

మొదటి పేజీ తరువాయి

నిధులు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వము అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. విద్యార్థుల సంక్షేమానికి వారు చదువులో రాణించేందుకు వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. అంతేకాకుండా క్రీడల్లో రాణించేందుకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. కానీ విద్యార్థులకు భారంగా పరిణమించిన స్కూల్ బ్యాగ్ ల బరువు విషయంలో మాత్రం ప్రభుత్వము, అధికారులు పట్టనట్లుగా వ్యవహరించడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదయాన్నే విద్యార్థులు బరువుతో కూడిన స్కూల్ బ్యాగులను భుజాన వేసుకొని భారంగా నడుస్తూ వెళ్లడం ప్రతి ఒక్కరు గమనిస్తున్నారు. బడి బ్యాగుల బరువు పిల్లల ఆరోగ్యం పై ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు అటు ఉంచితే భారమైన బ్యాగులు వారిని అనారోగ్యానికి గురి చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. బ్యాగుల మోత తల్లిదండ్రులకు ఇబ్బందిగా అనిపిస్తున్నప్పటికీ తప్పని పరిస్థితుల్లో వారు కూడా ఏమి అనలేకపోతున్నారు. పిల్లలు మంచిగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆశిస్తున్నారు. బ్యాగుల బరువు విషయంలో మాత్రం పరిస్థితులప్రకారం నడుచుకుంటున్నారు. పిల్లల శరీర బరువులు బ్యాగు బరువు 10 శాతం మించవద్దని విద్యావేత్తలు పలుసార్లు సూచించారు. కానీ అమలు జరగడం లేదు. పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీల సభ్యులకు ప్రభుత్వానికి సూచించారు. లిఖితపూర్వకంగా బడి బ్యాగు బరువు విషయమై విన్నవించారు. అయినప్పటికీ వారి వినతులు బుట్ట దాఖలు అయ్యాయి. విద్యా సంవత్సరం ప్రారంభంలో బడి బ్యాగుల బరువు తగ్గించాలని అనుకోవడం వరకే సరిపోతుంది తప్ప ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. జాతీయ విద్యా కమిషన్ 2005 స్కూల్ బ్యాగ్ 2020 విధానంలో పుస్తకాల బ్యాగుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నెలలో ఒకరోజు పుస్తకాల నుంచి విముక్తి (నో బ్యాగ్ డే) కల్పించాలని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ విద్యా కమిషన్ సూచనలను ఆమోదించింది. ప్రతి నెల మూడో శనివారం అమలు చేయాలని నిర్ణయించినప్పటికీ అమలు మాత్రం జరగడం లేదు. యధా ప్రకారం విద్యార్థులు భారమైన బ్యాగులతో పాఠశాలలకు వెళ్తున్నారు. పలు రాష్ట్రాల్లో నో బ్యాగ్ డే అమలు చేస్తున్నప్పటికీ తెలంగాణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక, 81 ప్రాథమిక ఉన్నత, 217 ఉన్నత పాఠశాల లు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో రెండు లక్షల 11 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సైతం బరువుతో కూడిన బ్యాగులను భుజాన వేసుకొని వెళ్తున్నారు. ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలల్లో మరింత బరువైన బ్యాగులు వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నూతన జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం బ్యాగు బరువు ఎంత ఉండాలో నిర్ణయించింది. ప్రథమ, ద్వితీయ తరగతి చదివే విద్యార్థుల బ్యాగు బరువు 1.6 నుండి 2.5 కిలోలు ఉండాలి. మూడు నుంచి 5వ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల బ్యాగు బరువు 1.7 నుంచి 2.5 కిలోల బరువు ఉండాలి. ఆరు , ఏడు తరగతులు చదివే విద్యార్థుల బ్యాగు బరువు రెండు నుంచి మూడు కిలోలు ఉండాలి. ఎనిమిదవ తరగతి చదివే విద్యార్థుల బ్యాగు బరువు 2.5 కిలోల నుండి మూడు కిలోల బరువు ఉండాలి. 9, 10 తరగతులు చదివే విద్యార్థుల బ్యాగు బరువు 3.5 నుండి 5 కిలోల బరువు ఉండాలి. కానీ అంతకంటే ఎక్కువగానే బరువు ఉంటుంది. ఇప్పటికే ఎంతోమంది విద్యార్థులు భారమైన బడి బ్యాగులతో అనారోగ్యంతో బాధపడుతున్న సంఘటనలు లేకపోలేదు. నూతన జాతీయ విద్యా విధానము 2020 ప్రకారము నిర్ణయించిన బ్యాగుల బరువులను అమలు చేస్తే తప్ప సమస్యకు పరిష్కారం దొరకదు. లేనిపక్షంలో విద్యార్థులు బరువైన బ్యాగులు భుజాన వేసుకొని వెళ్లక తప్పదు. పిల్లలపై అధిక బరువు పడితే రానున్న రోజుల్లో నాడీ వ్యవస్థ పై ప్రభావం చూపే అవకాశాలు ఉంటాయని పలువురు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. నడుము, మెడ, భుజాల నొప్పులు వస్తాయంటున్నారు. కండరాల నొప్పితోపాటు ఛాతి మీద ఒత్తిడి కూడా పెరిగే అవకాశం ఉంది. వెన్నుముకలో కూడా సమస్యలు వచ్చే అవకాశాలు లేకపోలేదు. దీంతో పిల్లల్లో ఎముకల పెరుగుదల తగ్గుతుందని డాక్టర్లు అంటున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఇళ్ళ ముందుకే బస్సులు వస్తాయి. వారికి బ్యాగులు ఎక్కువ దూరము మోసే అవసరము ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మాత్రం బ్యాగులు భుజాన వేసుకొని పాఠశాలలకు వెళ్లడంతో ఇబ్బందులు తప్పడం లేదు. సీసీఈ పద్ధతి పాఠశాల ల స్థాయిలో అమలు జరుగుతున్నప్పటినుంచి పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు సంఖ్య పెరిగింది. ప్రాజెక్టు వర్కులు చేయాల్సి వస్తుంది. దీంతో బ్యాగుల బరువు కూడా పెరిగింది. ముందు ముందు మరింత బ్యాగుల బరువు పెరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వము, అధికారులు ముందు జాగ్రత్తగా బ్యాగుల బరువు నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ఎస్ఎంసి సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

# భీమా ఇవ్వని భీమా ..

మొదటి పేజీ తరువాయి

రూపకల్పన చేసింది. గత సంవత్సరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే భీమా పథకాన్ని ముందుకు తీసుకుపోతుంది. కొండంత లక్ష్యంతో అమలు చేస్తున్న రైతు భీమా పథకం నిధుల లేమితో గత కొంతకాలంగా బాధితుల ఖాతాలో పరిహారం డబ్బులు జమకు నోచుకోకపోతుండడంతో బాధిత కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో 2018లో 568 మంది చనిపోతే 568 మందికి ఒక్కొక్క రైతు కుటుంబానికి రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా పరిహారం చెల్లింపులు జరిగాయి. అదే 2019 సంవత్సరంలో 563 మంది చనిపోతే 563 మందికి పూర్తిస్థాయిలో పరిహారం అందింది. అలాగే 2020వ సంవత్సరంలో 785 మంది చనిపోతే 785 మందికి పరిహారం అందక 2021 సంవత్సరంలో 598 మంది చనిపోతే 597 మందికి 2022వ సంవత్సరంలో 598 మంది చనిపోతే 598 మందికి, 2023లో 642 మంది చనిపోతే 619 మందికి మాత్రమే ప్రభుత్వం నుంచి భీమా పరిహారం అందింది. అదే 2024వ సంవత్సరంలో 200ల మంది ఇప్పటి వరకు చనిపోతే కేవలం 134 మందికి మాత్రమే రైతు భీమా పథకం కింద పరిహారం అందగా, మరో 66 మంది రైతు కుటుంబాలకు రైతు భీమా పథకం కింద రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా పరిహారం అందాల్సి ఉంది. రైతు భీమా ప్రారంభం 2018 నుంచి 2024 నవంబర్ వరకు జిల్లాలో 3954 మంది చనిపోగా 3864 మంది రైతు కుటుంబాలకు భీమా పథకం కింద ఎక్స్‌గ్రేషియా పరిహారం అందించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదే నల్గొండ జిల్లాలో 2022వ సంవత్సరంలో 1437 మంది చనిపోతే 1431 మందికి, 2023వ సంవత్సరంలో 1435 మంది చనిపోతే, 1380 మంది, 2024వ సంవత్సరంలో 327 మంది చనిపోతే, 167 మందికి మాత్రమే ఎక్స్‌గ్రేషియా అందించినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... వాస్తవంగా రైతు భీమా పథకంలో లబ్ధిదారుడైన రైతు చనిపోతే దశదినకర్మలోపే ప్రభుత్వం నుంచి అందాల్సిన ఎక్స్‌గ్రేషియా పరిహారం అందేలా రూపకల్పన చేసినప్పటికి ఇటీవల నిధుల లేమితో నెలలు గడిచిపోతున్న అనేకమంది రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పరిహారం చెల్లింపులో తీవ్ర జాప్యం నెలకొంటుంది. బాధిత కుటుంబాలు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఎక్స్‌గ్రేషియా పరిహారం నిరీక్షణలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిధుల లేమితో నిలిచిపోయిన ఎక్స్‌గ్రేషియా పరిహారాన్ని బాధితుల కుటుంబాలకు సకాలంలో చెల్లించి ఏ మేరకు అక్కున చేర్చుకుంటారో వేచి చూడాల్సిందే.

# సంగం డైరీ ప్రాజెక్ట్‌లో కాలుష్య నియంత్రణ (పిసిబి), రెవిన్యూ అధికారుల తనిఖీలు

మిర్యాలగూడ, ప్రభాతవార్త: మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ శివారులో ఉన్న సంగం డైరీ ప్రాజెక్ట్‌లో గురువారం కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి), రెవిన్యూ, పంచాయతీరాజ్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గతంలో విటి డైరీ పేరు మీద ఉన్న కర్మాగారాన్ని సంగం డైరీ యాజమాన్యం కొనుగోలు చేసి, ఎలాంటి అనుమతులు లేకుండా ఉత్పత్తి సామర్థ్యం పెంచుతున్నారని, విపరీతమైన పొల్యూషన్ వస్తుందని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి అదేశాల మేరకు పిసిబి ఈఈ సంగీత అధ్వర్యంలో నల్లగొండ నుండి విజిలెన్స్ టీమ్, స్థానిక తహశీల్దార్ హరిబాబు, డీఎల్‌పిఓ రాఘవేందర్, మిర్యాలగూడ రూరల్ సిఐ కె.వీరబాబులు కర్మాగారంలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ హరిబాబు మాట్లాడుతూ కర్మాగారానికి గతంలోనే పది ఎకరాలలో నాలా కన్వర్షన్ తీసుకున్నారని, కాలుష్య నియంత్రణ కోసం ఏర్పాటు చేయాల్సిన గ్రీన్ బెల్ట్‌ను పూర్తిగా అమలు చేయకుండానే ప్రాజెక్ట్ రన్నింగ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. శ్రీనివాస్‌నగర్, టీక్యాతండా తదితర గ్రామాలు నిబంధనల మేరకు 500 మీటర్ల పైగా దూరంలోనే ఉందని, తెలంగాణ అదర్శ పాఠశాల సమీపంలో ఉన్నట్లుగా గుర్తించామని తెలిపారు. తాము పరిశీలించిన అంశాలను నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్‌కు అందించనున్నట్లు తెలిపారు. పిసిబి అధికారిణి సంగీత మాట్లాడుతూ జోనల్ అఫీస్ నుండి నిబంధనల మేరకు అన్ని అనుమతులు పొంది ఉన్నారని, ప్రజలు అరోపిస్తున్నట్లుగా కాలుష్యం నిబంధనల మేరకే విడుదలవుతుందని, ప్రస్తుతం ప్లాంట్ ట్రయల్ రన్‌లోనే ఉందని, పూర్తిస్థాయి రన్నింగ్‌లోకి వచ్చిన తర్వాత కాలుష్యం వెలుపడే తీరు తెలుస్తుందని కలెక్టర్ అదేశాల మేరకు నివేదిక తయారు చేసి అందజేస్తున్నట్లు అమె తెలిపారు.






# అక్రమ మద్యం తయారీకి కేరాఫ్‌గా రామన్నపేట సర్కిల్..!

మొదటి పేజీ తరువాయి




గతంలో కూడా చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, భూదాన్ పోచంపల్లి మండలాల్లో కల్తీ మద్యంను తయారు చేసి ఈ ప్రాంతంలోని మద్యం షాపుల్లో విక్రయిస్తున్న తీరును ఎస్ఓటి పోలీసులు పసిగట్టి రెడ్ హాండెడ్‌గా పట్టుబడిన వైనం లేకపోలేదు. ప్రస్తుతం ఇదే తరహాలో రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కొంత మంది మద్యం షాపుల నిర్వాహకులు కల్తీ మద్యంను తయారు చేసే నిష్ణాతులైన ముఠా సభ్యులను ఏర్పాటు చేసుకుని దర్జాగా అక్రమ దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు గుప్పు మంటున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో నుంచి తేరుకోవడం లేదు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కల్తీ మద్యం, గ్రామాల్లో బెల్టు షాపులను నిర్వహించవద్దని ఉక్కుపాదంతో అణచివేయడంతో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా వాటిని తుంగలో తొక్కుతున్నారు. ఫలితంగా రామన్నపేట మండలంలో కొనసాగుతున్న బెల్టు షాపుల్లో ఏది కల్తీ మద్యమో.. ఏది అసలుదో గుర్తు పట్టలేకుండా బెల్టు షాపుల నిర్వాహకులు పథకం ప్రకారం అమ్మకాలు సాగిస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఇక్కడి మద్యం దుకాణాల్లోని కొంత మంది యజమానులు తమ ప్రాంతంలో సిండికేట్ వ్యాపారం చేయడం లేదంటూ పైకి గాంభీర్యం ప్రదర్శించినా లోపల మాత్రం రెండు చేతుల లాభాలను ఆర్జించాలన్న ఎత్తుగడలతో ఒక వైపు కల్తీ మద్యం.. మరో వైపు బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నా క్వార్టర్‌పై రూ.30 నుంచి రూ.50 అదనంగా వసూల్లు చేస్తూ మూడు పూలు.. ఆరు కాయలుగా అక్రమ కల్తీ, మద్యం వ్యాపారం విరాజిల్లుతుంది. వీటిని నిరోదించాల్సిన ఆబ్కారి శాఖ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. ఇటీవల మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్థానిక ఎక్సైజ్ అధికారుల పనితీరు బాగా లేదంటూ నేరుగా రాష్ట్ర స్థాయిలోనే ఎక్సైజ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కల్తీ మద్యంను కొనసాగిస్తున్న రాకెట్ ముఠాపై ఆరా తీసేందుకు ఎస్ఓటి పోలీసులు గత రెండు రోజుల నుంచి ఈ ప్రాంతంలో కూపీ లాగుతున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

### పాటించాల్సిన నిబంధనలు..

1. మద్యం షాపుల వద్ద అనుమతితో ఏర్పాటు చేసే పర్మిట్ గది 50 అడుగుల పొడవు, 20 అడుగుల వెడలప్పుతో ఏర్పాటు చేయాలన్న నిబంధనల ఉన్నా అవేమి పట్టనట్లుగా ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రతి మద్యం షాపు వద్ద పెద్ద పెద్ద డేరాలుగా వేయడంతో పాటు ఖాళీ ప్రాంతాల్లో సైతం సిట్టింగ్‌లు ఏర్పాటు చేసినా పట్టింపు లేకుండా పోయింది.

2. మద్యం దుకాణాలు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తీయాల్సి ఉంది. కానీ 80 శాతం షాపులు నిత్యం ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు తెరిచి ఉంచుతున్నారు.

3. ప్రతి దుకాణం ముందు ధరల పట్టిక ఉండాలి. అవేమి లేకుండా పోయాయి.
హోలోగ్రామ్ మిషన్ ఏర్పాటు చేయాలి. ఇది ఒక్క మద్యం దుకాణంలో లేదు.
మద్యం హోల్ సేల్‌గా అమ్మకూడదు. ఆరు బాటిళ్లకు మించితే నిబంధనలకు విరుద్ధమే. కానీ ప్రతి మద్యం దుకాణానికి పదుల సంఖ్యలో బెల్టు షాపులు ఉన్నాయి. ప్రతి బెల్టు షాపు నిర్వాహకుడికి హోల్‌సేల్‌గా మద్యంను విక్రయిస్తున్నారు.

4. తిను పదార్థాలు మద్యం షాపుల్లో, పర్మిట్ గదుల్లో సైతం విక్రయించరాదు. కానీ నూటికి నూరు శాతం షాపుల్లోనే విక్రయిస్తున్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 28:*



హాలియా మున్సిపాలిటీలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నందు హాలియా పట్ట ణఅయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవంలో నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు వడ్డే సతీష్ రెడ్డి,జంపాల దుర్గారావు, రాజేష్,బండి రమేష్, శ్రీనివాస్ చౌదరి, నరేష్,మరియు అయ్యప్ప స్వాముల సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మేడిపల్లి మోహన్ రావు,గడ్డం సోము, రావులపాటి ఎల్లయ్య, ఇండ్ల అంజి బాబు,షేక్ హుస్సేన్,బెజవాడ కృష్ణ,పేర్ల సైదులు, శివ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

*హాలియా, ప్రభాతవార్త,నవంబర్ 28:*



క్రీడా పోటీలతో విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగవుతాయని విశ్వహిందూ పరిషత్ ప్రాంత సహ కార్యదర్శి తోట భానుప్రసాద్ , ప్రాంత ఉపాధ్యక్షులు మేడిపల్లి మోహన్ రావు, హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాయప్రోలు మురళి కృష్ణలు అన్నారు. గురువారం బజరంగ్ దళ్ నల్లగొండ సాంస్కర్ సప్తాహం హాలియా ప్రఖండ ఆధ్వర్యంలో సాగర్ నియోజకవర్గం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని క్రమశిక్షణతో ఉన్నత స్థితికి చేరాలని ఆకర్షించారు. ఈకార్యక్రమంలో అనుముల మండల విద్యాధికారి గుండ కృష్ణమూర్తి, హెడ్ మాస్టర్ శైలజ, ౹ జిల్లా సంపర్క ప్రముఖ్ ఉంద్యాల ప్రకాష్ రెడ్డి, బజరంగ్ దళ్ నల్లగొండ జిల్లా కన్వీనర్ బజరంగ్ నరసింహ, ఆర్ ఎస్ ఎస్ ఇన్చార్జి బొమ్మపాల కోటేష్, భజరంగ్ దళ్ ఇన్చార్జి ఐతగోని సతీష్, శశి, పునీత్ , ప్రశాంత్, చరణ్, పీఈటిలు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలి



**హాలియా, ప్రభాత వార్త, నవంబర్ 28:** జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. గురువారం అనుముల మండలం లోని నాయుడుపాలెం గ్రామం లో మహాత్మా జ్యోతిరావు పూలే 134 లో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం,తాడిత పీడిత వర్గాల అభ్యున్నతికి, మహిళా అక్షరాస్యత అభివృద్ధి కోసం, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా తన జీవితాంతం అలుపెరుగని పోరాటం చేసి సామాజిక చైతన్యానికి కృషి చేసిన సామాజిక యోధుడు అని ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ విద్యాకమిటీ చైర్మన్ మేగావత్ మంగ్యా నాయక్, యడవెల్లి రమేష్, మేగావత్ శంకర్ నాయక్, సోనీ,అనూష, నేహా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

*పెద్దవూర, నవంబర్ 28 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని జాతీయ నాయకుల విగ్రహాల కూడలిలో ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలేకి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెలి వాడల్లో తొలిపొద్దు అయ్యి ఉదయించిన క్రాంతి రేఖగా మానవాళి చేత



మహాత్మా అని పిలిపించుకున్న మహనీయుడు, కుల కుట్రలు గుట్టును రట్టు చేసి, మనువాదాన్ని మట్టు చేసి మానవ వాదానిఇక బాటలు వేసిన తాత్వికుడు అగ్రహారాల్లో బందీగా ఉన్న అక్షరాన్ని అందరికి అందించిన అఖండ అక్షర యోధుడు సామాజిక వైతాళికుడు సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరిస్తూ ఘన నివాళులర్పిస్తున్నాం. అనేక సంఘర్షణలతో కూడిన నేటి సమాజానికి ఒక ఆశయరూపంగా నిలిచిన మహనీయుడు, కుల రక్కసి ఆధిపత్యాన్ని ఎదిరించి అక్షర యుద్ధం నడిపిన మహత్ముడికి ఉద్యమ జోహార్లు అర్పిస్తూ ఆయన చూపిన దారిలో నడుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహాల నిర్మాణ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షులు ఎంపీటీసీ మండల ఫోరం అధ్యక్షులు పులిమాల కృష్ణారావు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి అడెపు నాగార్జున మాదిగ, సామాజిక ఉద్యమకారులు కుక్కముడి ముత్యాలు, టీఆర్ఎస్ పెద్దవూర మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్, ముదిరాజ్ సంఘం నాయకులు ఈద వెంకన్న ముదిరాజ్, రమావత రవి, వార్డు మెంబర ఊర మధు, బొనిగా మదుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆసరాగా సీఎంఆర్ఎఫ్

*పెద్దవూర, నవంబర్ 28 ప్రభాతవార్త:*



ఆపద సమయంలో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా ఉంటుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కంభంపాటి సత్తమ్మ ఇటీవల అనారోగ్యానికి గురైన హాస్పిటల్‌లో చికిత్స తీసుకున్నది. ఈమెకి ప్రభుత్వం నుంచి మంజూరైనా రూ.60వేల చెక్కును గురువారం తుమ్మల శేఖర్ రెడ్డి అందజేసి మాట్లాడారు. అర్హులైన పేదలు సీఎం ఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ తుడుం అంజయ్య, 8వ మాజీ వార్డు మెంబర్ తుడుం సునీత, లింగయ్య, కంబంపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**పెద్దవూర, నవంబరు 27 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి గ్రామానికి చెందిన జానపాటి పద్మ ఇటీవల అనారోగ్యంతో గురి కావడంతో ఆమెకు గ్రామ పెద్దలు శిరసనగండ్ల లక్ష్మి నరసింహ రావు సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.30వేల చెక్కును వారి కుటుంబానికి మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట నాగిరెడ్డి, తిరుమల వెంకట్ రెడ్డి, జూపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

*కోదాడ నవంబర్ 28 ప్రభాతవార్త:*

కళాశాల యాజమాన్యం ఫీజు కోసమై ఒత్తిడి చేయగా ఒక విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన బుధవారం రాత్రి పట్టణంలో చోటుచేసుకుంది పట్టణ ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం స్థానిక స్నేహ నర్సింగ్ కళాశాలలో చదువుతున్న అస్సాం రాష్ట్రానికి చెందిన నర్గీస్ పర్వీన్ కళాశాలకు చెల్లించవలసిన ఫీజు విషయంలో యాజమాన్యం దూషించడంతో మనస్తాపం చెంది బుధవారం రాత్రి శానిటైజర్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు విషయాన్ని గమనించిన వార్డెన్ విద్యార్థిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు కళాశాల యాజమాన్యం వైద్యశాలకు రాకపోగా కనీసం ఈ విషయంపై స్పందించ లేదన్నారు తోటి విద్యార్థుల నుండి విషయాలను తెలుసుకొని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

*మోతె.. నవంబర్ 28 ప్రభాతవార్త.*



.పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు శివారులో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నామవరం గ్రామానికి చెందిన సయ్యద్ మల్సూర్ పెద్ద అల్లుడు నాగుల్ మీరా(32) గత కొన్ని రోజులుగా తాగుడుకు బానిస కాగా మృతుడు రాయినిగూడెం గ్రామంలోని మహేంద్ర షో రూమ్ లో ఆపరేటర్ గా పనిచేస్తున్నా డన్నారు. ప్రతిరోజు డ్యూటీ కి పోయే మాదిరిగ వెళ్తున్నానని చెప్పి రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామ శివారులోని పొలాల్లో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని అన్న లాల మహమ్మద్ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై యాదవేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ప్రమాదవశత్తు స్కూటీ పై నుండి పడి యువతి మృతి

*మిర్యాలగూడ, నవంబర్ 28, ప్రభాతవార్త*



స్కూటీ పైనుండి పడి యువతి మృతి చెందిన సంఘటన మిర్యాల గూడ శివారులోని రైల్వే బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై పి. లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ నగర్ గ్రామానికి చెందిన నెక్కంటి దివ్య (22) భర్త రమేష్ స్కూటీపై గ్యాస్ ఆఫీస్ కి వస్తుండగా స్కూటీ ప్రమాదవశత్తు స్కిడ్ అయ్యి పడిపోవడంతో దివ్య తీవ్రంగా గాయపడిందని గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించడంతో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో నల్గొండ తరలించగా చికిత్స పొందుతూ అక్కడ చనిపోయినట్లు తెలిపారు. మృతురాలి మేనమామ ఆటూరి ఉదయ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు



**నడిగూడెం, నవంబర్ 28, ప్రభాతవార్త.** మండలం లోని రత్నవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయికి ఎంపి కయ్యారు. జి. రేష్మ, కె. లోకేష్, పి. శ్రీరామ్ జిల్లా స్థాయిలో ఎంపిక కావడంతో గురువారము ఉపాధ్యాయులు వారిని అభి నందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షల్లో రాణించినప్పుడే ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది అన్నారు. విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు పోటీ పరీక్షలు ఎంతగానో దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు వెంకటాచారి, నారాయణ రావు, ప్రమీల, రజని, నరేంద్ర, కృష్ణవేణి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి





కోదాడ నవంబర్ 28 ప్రభాతవార్త:

సామాజిక వేత్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను నేటి యువత సాధించాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం పూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో పూలే విగ్రహ కమిటీ అధ్యక్షులు పాలూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష అంతమొందించాలంటే విద్యే ఏకైక మార్గమని నమ్మి బడుగు బలహీన వర్గాల విద్య కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు పూలే అన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గుండెల సూర్య నారాయణ, పెండెం వెంకటేశ్వర్లు, బాగ్దాద్, వీరారెడ్డి, అశోక్, ఆలేటి సత్య నారాయణ, నెమ్మదిదేవమని, శంకర్, సంజీవ్, బాబాతదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో.....** అణగారిన అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమానికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతి రావు పూలే అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిమర్రి సత్తిబాబు, పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ లు అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేయడంతో పాటు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడని కొనియాడారు. అందరికీ సమానంగా విద్యను అందించడంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపిన గొప్ప మహనీయుడు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోచింతల నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ కర్ల సుందర్ బాబు, సంగిశెట్టి గోపాల్, భీమ శ్రీనివాసరావు, పిట్టల భాగ్యమ్మ, కాసాని మల్లయ్య, చెలిగంటి వెంకట్, గొర్రె రాజేష్, అసేన్, జానీ, మజాహర్, బుచ్చి బాబు, కొట్టే నాగేంద్ర, అలిమ్, దస్తగిరి, అఫ్రోజ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు

కోదాడ నవంబర్ 28 ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలకు సంబంధించి అమలును కళారూపాలలో ప్రదర్శిస్తూ ప్రజా పాలన కళాయాత్ర పదోవ రోజున అనంతగిరి మండలం. వసంతపురం. వాయిలసింగారం. గ్రామాల లో గురువారం కళాబృందం వారు నిర్వహించారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ,స్కిల్ యూనివర్సిటీ, రెసిడెన్షియల్ స్కూలు, రైతుకు రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్, స్వయం సహాయక సంఘాలకు నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళారూపాల ద్వారా ప్రదర్శనలను నిర్వహించారు ఈ



కార్యక్రమంలో మాజీ లీశి వెంకటేశ్వర్లు. కార్యదర్శులు. అక్షయ్ తేజ .గురు లక్ష్మి. సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. పాలకుర్తి శ్రీకాంత్. డప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. గజ్జి మంజుల. సిరిపాంగి రాధ. మల్లెపాక శిరీష .అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగంగా జరపాలి

మునగాల నవంబర్ 28 (ప్రభాతవార్త ):



ధాన్యం కేంద్రాల వద్ద కొనుగోలు వేగంగా జరపాలని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ సూచించారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని విజయ రాఘవపురం గ్రామంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చే రైతులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని, కొనుగోలు వేగంగా జరిపి వెంట వెంటనే మిల్లులకు చేరవేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. కొనుగోలు జరిపిన 48 గంటల లోపు రైతు ఖాతాలో డబ్బు జమ వుతుందని సన్న రకం ధాన్యానికి ఐదు వందల రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట తాసిల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం, నవంబర్ 28, ప్రభాతవార్త



.నడిగూడెం కే ఎల్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల వృత్తి విద్యా కోర్సుల విద్యార్థుల ఓజేటి కార్యక్రమాన్ని గురువారం డిఐఈఓ భాను నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని స్వయం ఉపాధి పొందాలని ఆయన కోరారు. వృత్తి విద్య కోర్సులు పూర్తిచేసిన ఎంతో మంది విద్యార్థులు ఉపాధి పొందా రన్నారు. ఈ కోర్సులు చదివితే ఎంతో ప్రయోజనం కలుగు తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి విజయ నాయక్ వృత్తి విద్యా కోర్సుల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలి

**మునగాల నవంబర్ 28 ప్రభాతవార్త** కస్తూరిభా పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ మంజూరు చేయాలని టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె పాండు రంగా చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మునగాల మండల కేంద్రంలో రేబితీజు గళిళీ ఉపాధ్యాయుల, గళీగగినీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కేజీబీవీ మునగాల పాఠశాల లో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పని భారం తగిన టైం స్కేలు మంజూరు చేసి ఉపాధ్యాయుల ఇబ్బందులు తొలగించాలన్నారు. ఈ కార్యమంలో మండల ప్రధాన కార్యదర్శి వై విక్రమ్ రెడ్డి, ర్ణీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కే విజయనిర్మల మరియు ఎస్ఓ రాణి మేడమ్ మరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## కోదాడ



## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో



**నడిగూడెం,నవంబర్ 28, ప్రభాతవార్త.** మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం కోదాడ ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మాయిశ్చర్ వచ్చిన తర్వాతనే కేంద్రానికి వడ్లు తీసుకురావాలని అన్నారు. చెక్ చేసిన అనంతరం అధికారులు వడ్లు కొనుగోలుకు అనుమతి ఇస్తారని తెలియజేశారు. రైతులకు ఎలాంటిసందేహాలు ఉన్న సంబంధిత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత వ్యవసాయ అధికారి ఆర్ దేవప్రసాద్ ఆర్ఐ గోపాలకృష్ణ ఏఈఓ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం సన్మానం

**నడిగూడెం, నవంబర్ 28, ప్రభాతవార్త.** మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన బుస సురేష్ వృక్ష శాస్త్రంలో డాక్టరేట్ పొందడంతో నడిగూడెంలో గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు. వృక్షశాస్త్రంలో డాక్టరేట్ పొందిన నడిగూడెంకు చెందిన మొదటి వ్యక్తి అని అన్నారు. బావి భారత పౌరులను తీర్చిదిద్దేందుకు ఆయన చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. మరిన్ని అవార్డులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మొరిశెట్టి రమణారావు, దివ్వెల శ్రీనివాసరావు, భువనగిరి ఉపేందర్, గజ్జి అప్పారావు, కొండా వెంకన్న, కారం శెట్టి యుగంధర్, వెంకటేష్, కనకదుర్గ, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.



## గుర్తింపు కార్డులు పంపిణీ

**నడిగూడెం, నవంబర్ 28, ప్రభాతవార్త.** మండలంలోని రామాపురంలో



గ్రామీణ హమాలీ వర్కర్స్ కుగుర్తింపు కార్డులను గురువారంసిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐక్యంగా ఉద్య మించాలన్నారు. కనీస వేతన చట్టాలు అమలు చేయాలన్నారు. కార్మిక చట్టాల అమలులో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో ప్రజా సంఘాల నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు ,ఏనుగుల వీరాంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్నకోటిరెడ్డి ,హమాలీ మేస్త్రీలు శ్రీనివాస్, గోపి, రాంబాబు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక

కోదాడ నవంబర్ 28 ప్రభాతవార్త: డిసెంబర్ నెలలో జరగనున్న రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు అనంతగిరి మండల పరిధిలోని పాలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు వెంకయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చెకుముకి నైపుణ్య పరీక్షలో తమ విద్యార్థిని మట్టపల్లి పల్లవి విజేతగా నిలిచిందన్నారు. డిసెంబర్ నెలలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ స్థానం సాధించాలని పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# త్వరలో రైతులందరికీ రైతు భరోసా

తెలంగాణ వ్యాప్తంగా రైతు సభలు
డిసెంబర్ 7 సీఎం చేతుల మీదుగా బ్రాహ్మణ వెల్లంల డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్, మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం
జిల్లాలో మిగిలిపోయిన ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం
మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 28**
త్వరలో రైతులందరికీ రైతు భరోసా డబ్బులను వారి ఖాతాలో జమ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా త్వరలో రైతు సభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. డిసెంబర్ 7న బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, నల్గొండలోని మెడికల్ కళాశాలకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎన్జీ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు రిజర్వాయర్ ను ఇప్పటికే నింపడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో చుట్టుపక్కల గ్రామాలలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు సాగు ఆయకట్టు పెరుగు తుందన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో 18 సంవత్సరాల తన చిరకాల వాంఛ నెరవేరబోతుందని అన్నారు. రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో రైతులకు చెల్లిస్తామని స్పష్టం చేశారు. నల్గొండ పట్టణంలో రూ.110 కోట్లతో స్పెషల్ డెవలప్మెంట్ కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తోపాటు పలు అభివృద్ధి పనులు, రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన, రూ.275 కోట్లతో నిర్మించిన మెడికల్ కళాశాల భవనాన్ని సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా పాత టౌన్ హాల్లో కొత్తగా జిల్లా గ్రంథాలయంకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు రూ.100 కోట్లతో లతీఫ్ షాప్ దర్గా, బ్రహ్మంగారి గుట్ట ఘాట్ రోడ్డులకు శంకుస్థాపన చేయడానికి ఇప్పటికే ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ఎస్టిమేట్ వేయడం జరిగిందని వెల్లడించారు. వీలైతే వీటిని సీఎంతో శంకుస్థాపన చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో పాటు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారని పేర్కొన్నారు. శుక్రవారం సీఎం పర్యటనకు సంబంధించి ఖచ్చితమైన తేదీని ప్రకటించి చెబుతానని పేర్కొ న్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అన్నిటిని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మూసితో ఎక్కువ నష్టపోయేది, అనారోగ్యం పాలయ్యేది నల్లగొండ జిల్లా ప్రజలేనని అన్నారు. మూసి ప్రక్షాళనతో న్యాయం జరుగుతుందన్నారు. ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గానికి సంబంధించి రెండు మిషన్లు త్వరలో జిల్లాకు చేరుకుంటాయని, 20 నెలల్లోనే సొరంగ మార్గాన్ని పూర్తి చేస్తామని అన్నారు. దీంతో ఎంఆర్పితో పని లేకుండా నీళ్లు వస్తాయని తెలిపారు.రూ.500 కు గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేదేశంలో ఎక్కడలేని విధంగా రూ 500 కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల కరెంటును కూడా ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. నెలకు రూ.300 కోట్లను భరిస్తూ మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు బిజెపి అధికారాల్లో ఉన్న రాష్ట్రాలలో ఎక్కడ కూడా అమలు కావడం లేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పులపాలు చేయగా వాటిని భరిస్తూ పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతున్న దన్నారు. రూ. 30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు రూ .30 వేల కోట్లతో చేపట్టబోయే రీజినల్ రింగ్ రోడ్డు శంకుస్థాపనకు ప్రధాని మోడీ, కేంద్రమంత్రి గడ్కరీ ని కలిసి ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి, నిధుల కోసం కేంద్ర మంత్రులను కలవడం జరుగు తుందని వెల్లడించారు. హైదరాబాద్విజయవాడ రోడ్డును కేంద్రమంత్రి గట్కరితో చర్చించి ఫైనల్ చేయడం జరుగుతుందన్నారు. నల్గొండ రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి టెండర్లు పిలవడం జరిగిందని ,అవి కూడా త్వరలో పనులు ప్రారంభ మవుతాయని పేర్కొన్నారు. విలేకరుల సమావేశ నల్గొండ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బుగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 28*



నాగార్జునసాగర్ లో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను నాగార్జునసాగర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నార్ల రామదాసు ఆధ్వర్యంలో నిర్వహించారు గురువారం పైలాన్ కాలనీ జెన్కో సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి అధ్యక్షులు రాందాసు,కౌన్సిలర్ రమేష్ జి,బిసి సంఘం నాయకులు పూలమాల లేసి ఘన నివాళులర్పించారు,ఈ సందర్భంగా అధ్యక్షులు రాందాస్ మాట్లాడుతూ మహాత్మ పూలే పోరాటస్ఫూర్తి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.కౌన్సిలర్ రమేష్ జి మాట్లాడుతూ బడుగుబలహీనవర్గాల అభివృద్ధి కోసము ఆహోర్నిశలు ఖుషిచేసిన గొప్ప వ్యక్తి అన్ని కొనియాడారు ఆయన బాటలో నడవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల వీరయ్య,గుజ్జుల కొండలు,గాజుల రాము,గుజ్జుల శ్రీను,సల్లోజి శేఖర్ చారి, నందికొండ సత్యం,గుజ్జుల తిమ్ములు, నల్లబోతుల తిమ్ములు,తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన నూతనగంటి తేజస్విని

*కొండ మల్లె పల్లి ప్రబాత వార్త నవంబర్ 29*



కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నూతనగంటి ఈశ్వర్ మంగా దంపతుల కుమార్తె నూతన గంటి తేజస్విని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విడుదలైన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలలో భాగంగా ఆమె మొదటి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈశ్వర్ దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె, కుమారుడు నూతన గంటి కిరణ్ బీటెక్ పూర్తి చేసి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. గురువారం విడుదలైన ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జి ఫలితాలలో తేజస్విని ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తేజస్విని పదవ తరగతి వరకు కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చదివారు .ఇంటర్ నల్గొండలోని గీతాంజలి కళాశాలలో పూర్తి చేశారు. డిగ్రీ నిజాం కాలేజ్ హైదరాబాదులో పూర్తి చేశారు. ఎల్.ఎల్.బి ఢిల్లీ లా కాలేజీలో ఢిల్లీలో పూర్తి చేశారు .మొదటి ప్రయత్నంలోనే ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కట్ట వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ దామోదర్ రెడ్డి తో పాటు పలువురు బంధుమిత్రులు, నాయకులు ,పెద్దలు తేజస్వినికి అభినందనలు తెలియజేశారు.

## నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన ఆరునెలల దన్విత

*చింతపల్లి,28నవంబర్,ప్రభాతవార్త:*






చింతపల్లి మండలం వర్కాల గ్రామానికి చెందిన తిగుళ్ల శ్రావణి,శివ దంపతుల కూతురు దన్విత 6నెలల వయసులో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించి అందరినీ ఆశ్చర్య పరిచింది.అతి చిన్నవయసులో 9 సెట్స్ ఫ్లాష్ కార్డ్స్ అనగా 250+ కార్డులను గుర్తించి ఈ ఘనత సాధించిందని వారు తెలిపారు. దన్విత నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించడంతో ఆమె తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.చిన్ననాటినుండే పిల్లలను క్రమశిక్షణతో పెంచడంతో గ్రామస్తులు తల్లిదండ్రులను,ఆరు నెలల దన్వితను అభినందించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతులమీదుగా ఈ అవార్డు తీసుకోవాలనుందని తల్లిదండ్రులు తెలిపారు.మండల ఉన్నతాధికారులు స్పందించి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరుతున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి మండల విద్యాధికారి అంబటి అంజయ్య

*కట్టంగూర్, నవంబర్ 28, ప్రభాతవార్త*



రెసిడెన్షియల్ పాఠశాలు, ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి గుణాత్మక విద్యతో పాటు నాణ్యమైన పౌష్టిక ఆహారమైన భోజనం అందించాలని కట్టంగూర్ మండల విద్యాధికారి అంబటి అంజయ్య సూచించారు. గురువారం నాడు ఆయన చిన్నపురిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్బంగా వంట సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు వంటగదిని తనిఖీ చేశారు. వంట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వంటకు తాజా కూరగాయలను వాడాలని, వంటకు ఉపయోగించే పప్పులు అలాగే చింతపండు లాంటి వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకొని పురుగులు రాళ్లు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పదోవ తరగతిలో 100 ఫలితాలు సాధించడానికి ఇప్పటినుండే ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆ దిశగా విద్యార్థులకు బోధన చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించిన సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ పనసం మాధవి పాఠశాల నిర్వహణ తదితర విషయాలను వారికి వివరించారు.

## గ్రామ అభివృద్ధికి మంత్రి సహకారంతో తోడ్పడతా

*నార్కట్పల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంల సహకారంతో మండలం లోని యల్లారెడ్డిగూడెం గ్రామం



లోని ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య కు శాశ్వత పరిష్కారం చూపాతామని ఆ గ్రామ మాజి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, జిల్లా పార్టీ నాయకులు ఎల్లెందుల లింగస్వామి (కిట్టు)లు గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు.గురువారం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజి సమస్య కారణంగా అక్కడి ప్రజలు తవ్రంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వారి దృష్టికి తసుకువెళ్ళగా వారు వెంటనే స్పందించి తమ సొంత డబ్బుతో తాత్కాలికంగా సమస్యను పరిష్కరించి త్వరలోనే శాశ్వత పరిష్కారం కల్పించడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు వారి కృతజ్ఞతలు తెలిపారు.




# చేతి వృత్తిదారులకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి

...ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలి

....బండ శ్రీశైలం



**మర్రిగూడ,28నవంబర్,ప్రభాతవార్త:** చేతి వృత్తిదారులకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి,బ్యాంకుల్లో ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని తెలంగాణ చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం అన్నారు.గురువారం మర్రిగూడ మండలం చేతి వృత్తిదారుల సంఘం సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.నేడు గ్రామీణ ప్రాంతాల్లో వృత్తులను నమ్ముకొని జీవిస్తున్న వివిద చేతివృత్తు దారులు వృత్తిని కోల్పోయిఇ ఉపాధిలేక వలస వెళుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని నిర్లక్ష్యం చేస్తూ ఉన్నాయని,నిధులు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. కులగణను చేసి మేమే ఎంతో మా వాటా ఇవ్వాలని ఇప్పటికైనా ప్రభుత్వాలు చేతివృత్తిదారులను పరిరక్షించాలన్నారు.ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకుల్లో వడ్డీలేని రుణాలు ఇవ్వాలని,బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి వృత్తులను రక్షించాలని ఆయన అన్నారు. 52 శాతం ఉన్న బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలని ,ఇప్పుడు జరుగుతున్న కుల గణనకు స్వాగతిస్తున్నామన్నారు. వృత్తిదారులకు 5వేల పెన్షన్ వర్తింపజేయాలని,ఆయా మండల కేంద్రాల్లో వృత్తి మార్కెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వృత్తి పరిరక్షణకు వృత్తిదారులంతా ఉద్యమించాలన్నారు.ఈ సమావేశంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి,చేతివృత్తిదారుల సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు కర్నాటి వెంకటేశం,కార్యదర్శి వరికుప్పల ముత్యాలు,మర్రిగూడ మండల నాయకులు రామలింగాచారి అధ్యక్షులుగా చెరుపల్లి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సల్వాజు రామలింగాచారి ,ఉపాధ్యక్షులుగా పాడిచెర్ల అంజయ్య, సల్వోజు కృష్ణమూర్తి,కమిటీ సభ్యులుగా ఆరుగురిని ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజి సర్పంచ్ ,గీత కార్మిక సంఘం మండల నాయకులు వీరమల్ల ముత్యాలు గౌడ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతికి నిదర్శనం జమ్మిచెట్టు

మర్రిగూడ,28నవంబర్,ప్రభాతవార్త:



భారతీయ సంస్కృతికి నిదర్శనంగా నిలిచిన జమ్మిచెట్టు విజయానికి సంకేతంగా వర్ధిస్తూ గురువారం మర్రిగూడ మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో జమ్మిచెట్టును నాటారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి నిదర్శనంగా, విజయానికి సంకేతంగా నాటి నుండి నేటివరకు ప్రతి సంవత్సరం దసరా వేడుకల్లో జమ్మిచెట్టును ప్రత్యేకంగా హిందువులు పూజించడం ఆనవాతిగా వస్తుందని అందుకోసం ఈ చెట్టును నాటినట్లు తెలిపారు.తమ పాఠశాలలో ఆవరణలో నాటిన జమ్మి చెట్టు పెరిగి మర్రిగూడ గ్రామస్తుల పూజలు అందుకునేవిదంగా తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అమరవీరుల ఆశయసాధన రాష్ట్ర అధ్యక్షులు కోరె సాయిరాం, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొలుకులపల్లి యాదయ్య, మాజి ఉప సర్పంచ్ గోర్ల అలివేలు నర్సింహ,ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు, శ్రీరమణ, వేదవతి, రేణుక, నీలిమ, సుమన, కృష్ణవేణి, జకీరాబేగం, హైమావత్, మాలతి, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చండూరు రూరల్,28నవంబర్,ప్రభాతవార్త:



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా పేదలకు అండగా ఉంటుందని చామలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు రాచమల్ల మణిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని చామలపల్లి గ్రామానికి చెందిన అలిశెట్టి శ్రీనివాసులుకు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ 60వేలు చెక్కును గురువారం చండూరు మండలపార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం ఆధ్వర్యంలో చామలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు రాచమల్ల మణిపాల్‌రెడ్డి,ఉపాధ్యక్షులు పగిళ్ల అంజయ్య, లబ్దిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా మణిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పేద కుటుంబానికి అన్ని సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండెల ప్రతాప,కాటం రవిగౌడ్,మేక పాపిరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, రఘు వరన్‌రెడ్డి, పెద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,నేర్లకంటి గోపాల్,నేర్లకంటి వేలాద్రి, లక్ష్మయ్య, అలిశెట్టి కొండల్, నరేష్,మల్లిఖార్జున్,నగేష్,రమాచారి,ముదిగొండ రమేష్,గిరి మల్లయ్య,యాదయ్య,నారయ్య, సత్తయ్య,కాటం మల్లయ్య, ముదిగొండ కృష్ణయ్య,కాట మహేందర్,నాగటి రాంబాబు,గుండెల ఏసు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కు మంత్రి పదవి రావాలని అయ్యప్ప స్వామికి పూజలు

మెరుగైన పాలన చేయడానికి మంత్రి పదవి దక్కాలని అయ్యప్పను వేడుకున్న స్వాములు



**దేవరకొండ, ప్రభాతవార్త, నవంబర్ 28:** ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు మంత్రి పదవి రావాలని చిలువేరు చంద్రమౌళి గురుస్వామి, పెండి కారు నాగేశ్వర్ గురు స్వామి ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి ప్రతిరోజు నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసు కుంటూ పరిష్కారాన్ని చూపిస్తూ, నూతనంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను మొదలుపెట్టి నిర్విఘ్నంగా జరిపిస్తూ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్ కు తప్పకుండా మంత్రి పదవి దక్కాలని తద్వారా ఇంకా మెరుగైన పాలన చేయడానికి వీలవుతుందని అందుకోసం తప్పకుండా మంత్రి పదవి వచ్చేలా చూడాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. మంత్రి పదవి వస్తే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, యువకులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రేవల్లి వెంకటయ్య గురుస్వామి, నేనావత్ పాండు నాయక్ స్వామి, గుర్రం నిరంజన్ స్వామి, రామావత్ అభిలాష్ స్వామి, నేనావత్ వెంకన్న స్వామి, కోర్ర నవీన్ స్వామి, ఆకు తోట వినయ్ స్వామి, కోర్ర బాలాజీ స్వామి, నేనావత్ గోపి స్వామి పాల్గొన్నారు,

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



**దేవరకొండ, ప్రభాతవార్త, నవంబర్ 28:** డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడలో జరుగుతున్న సిపిఎం నల్గొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య పిలుపునిచ్చారు. పట్టణంలో గురువారం సిపిఎం కార్యాలయంలో మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డిసెంబర్ 21న మిర్యాలగూడ పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని ఈ బహిరంగ సభకు దేవరకొండ నియోజకవర్గం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ప్రజల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసే ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, నల్లవెంకటయ్య,మండల కార్యదర్శి నాగటి నాగరాజు,గుడుగుండ్ల రాములు , కావలి కృష్ణయ్య , దేవరకొండ మండలం కమిటీ సభ్యులు బిజిలి లింగయ్య, మలిగిరెడ్డి పర్వత్ రెడ్డి, నల్ల శీను, బుడిగ వెంకటేష్ , ఎండి రహిం తదితరులు పాల్గొన్నారు,

## కెజిబివి టీచింగ్ , నాన్ టీచింగ్ సిబ్బంది నిరసన

చింతపల్లి,28నవంబర్,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది 3వ రోజు నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమను తక్షణమే రెగ్యులర్ చేయాలని,వెంటనే పేస్కేల్ అమలు చేయాలని గురువారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.కస్తూరిబాలో పని చేస్తూ నిరుపేద బాలికల విద్యకు కృషి కెజిబివి సిబ్బంది పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి వివక్ష తగదన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎస్.వాసవి, ఉపాధ్యాయ బృందం ఎస్.అనురాధ,లతీఫ్,ఉన్నిసా,జె.పద్మ,సిహెచ్ అనూష,వి.శ్రీలత,సుకన్య, దేవేంద్ర,సరస్వతి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై కళాబృందాల ద్వారా అవగాహన

**డిండి, నవంబర్ 28, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌక్ వద్ద గురువారం రోజున ప్రజా కళాబృందంచే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాకముందుకు చెప్పినటువంటి సంక్షేమ ఫలాలన్ని ఆరు సూత్రాల పథకం అమలుపరమట, రైతులందరికీ రుణమాఫీ పై పాటల రూపంలో కళాబృందం గ్రామ గ్రామాన ప్రజలందరిని చైతన్య పరిచారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారి సతీమణి వేముల పుష్పక్క గారి ఆధ్వర్యంలో కళాబృందం పాటలు పాడి ప్రజలందరి చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా,పంచాయతీ కార్యదర్శి జంగయ్య, అంగన్వాడీ టీచర్స్ సత్యవాణి , లావణ్య చంద్రకళ , కళాకారులు కప్పల వసంత, పలస నిర్మలతోపాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.






# జ్యోతి బాపులే కు ఘన నివాళులు

చిట్యాల, నవంబర్ 28, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కై పోరాటం చేసిన సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతిని చిట్యాల లో ఘనంగా నిర్వహించుకున్నారు. మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన శివనేని గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎల్ల మహలింగం యాదవ్ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పొకల దేవదాసు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, చీమల శ్రీనివాస్, రుద్రవరం కుమార్, నూతి సైదులు, లింగస్వామి, రుద్రవరం ఉపేందర్, మల్లేష్ తదితరులు ఉన్నారు. చిట్యాల పట్టణంలో : జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా మహనీయుల విగ్రహాల వద్ద బీసీ సంక్షేమ సంఘం నగరికల్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల శ్రీనివాస్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పొకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్ల యాదవ్, ఎద్దులపురి కృష్ణ, ఆరూరి లక్ష్మీనారాయణ, జంపాల వెంకన్న, ఇబ్రహీం, ఎల్ల మహలింగం, గ్యార మారయ్య, రుద్రవరం కుమార్, అరూరి శ్రీనివాస్, గోలి మహేష్, బైకాని నాగరాజు తదితరులు ఉన్నారు.జడ్పీ ఉన్నత పాఠశాలలో : జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోగి కార్ మాధవి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలిక విద్యకై, కుల వివక్ష రూపుమాపణ కోసం, సామాజిక అసమానతలు రూపుమాపడానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. చిలక రాజు శ్రీనివాస్, పద్మజ, కోనమ్ శ్రీనివాసులు, ఇందిరా, కవిత, సైదులు, శైలజ, మంజుల, శంకరయ్య, సాదిక్ తదితరులున్నారు.



# ప్రజా పాలన కాదు దొరల పాలన నడుస్తోంది



నార్కట్‌పల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో నడిచేది ప్రజా పాలన కాదు దొరల పాలన అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల మాజీ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డిలు విమర్శించారు.ఈ నెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ గురువారం పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ తొలి మలి ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలను ఒడ్డి సాధించిన స్వరాష్ట్ర కలను సాకారం చేసిన రోజును గుర్తు చేసుకుంటూ దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయం అన్నారు.చెప్పిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కేవలం మాటల గారడీఈతోనే కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు.హామీలను అమలు చేయమంటారనే ఒక్కో రోజు ఒక్కో విధంగా డ్రామాలు ఆడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.హైడ్రా పేరిట కోట్ల రూపాయలను దోచుకుని ఆమాయకుల పొట్ట గొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.పోరాడి సాధించిన తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు.ప్రతి బిఆర్ఎస్ నాయకుడు కార్యకర్త బాధ్యతగా రేపు నల్లగొండలో చేపట్టబోయే దీక్షా దివస్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రావాలని ఇవలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి పుల్లెంల ముత్తయ్య, మాజీ సర్పంచ్‌లు మల్ల బాలకృష్ణ, కొత్త నరసింహ, కృష్ణ, ఎల్లయ్య, చెర్వుగట్టు మాజీ డైరెక్టర్ మేక వెంకట్ రెడ్డి, ఎడమ శేఖర్ రెడ్డి, మహేశ్వరం సతీష్, బోడ శ్రీను, నర్సింహా చారి, పంజాల రామలింగం, చిట్యాల రవిచంద్ర యువజన నాయకులు వడ్డేపల్లి నాగరాజు, జాని, రామలింగం, పెరుమాళ్ళ రవి, మల్లికార్జున్ , జాని , మనీష్ తదితర బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## నకిరేకల్ పట్టణంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 134 జయంతి వేడుకలు

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 28..



అసమానతల సమాజంపై అలుపు లేని పోరాటం చేసిన పోరు కెరటం అనేక పాఠశాలలు నెలకొల్పి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతి రావు పూలే 134 వర్ధంతి ని నేడు నకరేకల్ పట్టణ కేంద్రంలో బహుజన మహాసభ ఆధ్వర్యంలో మహనీయునికి నివాళులు అర్పించడం జరిగింది పూలేగారు నేటి సమాజానికి ఆదర్శనీయమని పాల్గొన్న నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ నాయకులు గజ్జి రవి, సునీల్ మాదిగ, బొల్లికొండ లింగతీదిశయ్య అక్కెనపల్లి వీరస్వామి, బీజినీ, వంగూరి రామన్న మాదిగ రవి, వంగూరి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ .. అఖిల భారత యాదవ సంఘం నాయకులు తిరుగుడు రవి యాదవ్ ,మండల కృష్ణ, చెడివల్లి కాశిరాం బహుజన మహాసభ జిల్లా కన్వీనర్ గుండగోనిఎంకన్న గౌడ్, పుణ్యమూర్తి లింగ యాదవ్, నకరకంటికంటి వెంకటరత్ గుర్రం కోటేష్ వంగూరి నరేష్ తదితరుల పాల్గొన్నారు

## సిపిఐఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

కేతేపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త:



కేతేపల్లి డిసెంబర్ 2 మిర్యాలగూడలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు పిలుపునిచ్చారు. కేతేపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్ భవన్‌లో ఆ పార్టీ జిల్లా మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో డిసెంబర్ 2,3,4 తేదీలలో జరిగే సిపిఐఎం పార్టీ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మహాసభల విజయవంతానికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు మండల కమిటి సభ్యులు వీరబోయిన చౌదయ్య, వంగూరి వెంకన్న, చౌగోని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా లెవల్ లో సత్తా చాటిన గాజుల సుకన్య శ్రీనివాస్

నకిరేకల్ ప్రభాత వార్త నవంబర్ 28



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (తిదిది ) ఆదేశానుసారం, ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ , తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు నాయకత్వం లోతెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆశీస్సులతో ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదులో తెలంగాణలో టాప్ 10 లో నిలిచిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే


చిట్యాల రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త :



అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రుద్రవరం లింగస్వామి మాదిగ అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఎంఆర్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా పూలే చిత్రపటానికి ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగలతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష, అన్యాయాలను వ్యతిరేకంగా పూలే జీవితాంతం పోరాడారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఏర్పుల రాకేష్, ఏర్పుల దామోదర్, మాచర్ల యాదగిరి, ఏర్పుల సైదులు, సాగర్ల నాగరాజు, చింతకింది అజయ్, చెల్లమల్ల మధు, చేకూరి పరమేష్, మాచర్ల భిక్షం, ఏర్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

**నార్కట్‌పల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త** మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన దుబ్బ మురళి ప్రమాదవశాత్తు కాలు విగిరి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆయనకు తన పరామర్శను స్థానిక నాయకుల ద్వారా అందించారు.ఆయన సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను కలిసి ఎమ్మెల్యే పంపించిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



# ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత





...ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,28నవంబర్,ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా చింతపల్లి మండల పరిధిలోని మాల్ మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ షాప్‌ను గురువారం ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించి,షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.మార్కెట్ యార్డులో ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి,ఆ స్థలంలో షాపుల నిర్మాణంపై అధికారులతో చర్చించారు. వ్యాపారస్తులకు అనువుగా షాపులను నిర్మిస్తామని ,దానికి త్వరలోనే శంఖుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు.మాల్ పట్టణ ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసా హారం, చేపలు తదితర నిత్యావసన వస్తువులన్నీ ఒకే చోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో తగు చర్యలు చేపట్టామన్నారు.మార్కెట్‌యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిర 100కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. అదేవిదంగా మాల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు రషీద్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని వారి ఇంటివద్ద పరామర్శించి , ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్,మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజి ఎంపిపి భవాని పవన్ కుమార్,రవినాయక్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్, మాజి జెడ్పీటిసి జంగిడి నర్సింహాయాదవ్,హరినాయక్, ముచ్చర్ల యాదగిరి మాస భాస్కర్ ,అంగిరేకుల గోవర్ధన్,వైస్ ఎంపిపి యాదిగౌడ్, దొంతం వెంకట్ నర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, రవీందర్‌గౌడ్,ఆంధ్ర రాజేష్,జంగిడి శ్రీను,గోపిడి కృష్ణారెడ్డి, గుండ్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మదారు ,రవీందర్‌గౌడ్,జితేందర్‌రెడ్డి, ఉప్పు శ్రీశైలం, డైరెక్టర్లు ముషఫార్, హన్మా నాయక్,గొడకొండ్ల ఖలీల్, జంగయ్య గౌడ్, వెంకటేష్, దాసరి రాజుయాదవ్,మార్కెట్ సెక్రటరీ మోహన్, విద్యుత్ ఏడి సాగర్‌రెడ్డి, ఏఈ మురళి,లైన్‌మెన్ కృష్ణ,అసిస్టెంట్ లైన్‌మెన్ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



..ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,28నవంబర్,ప్రభాతవార్త:** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను గురువారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు అందించే మద్యాహ్న భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని ,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని విద్యార్థులతో కలిసి విందులో పాల్గొన్నారు.సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.సంక్షేమ గురుకులాలు,వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం కోసం డైట్ చార్జీలు,వ్యక్తిగత పరిశుభ్రతకోసం కాస్మొటిక్ చార్జీలను 40శాతం మేర ప్రభుత్వం పెంచిందని అన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 93 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్,మాజి ఎంపిపి భవాని పవన్ కుమార్, రవినాయక్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజి జెడ్పీటిసి జంగిడి నర్సింహాయాదవ్, హరినాయక్, మాస భాస్కర్ అంగిరేకుల గోవర్ధన్,వైస్ ఎంపిపి యాదిగౌడ్, దొంతం వెంకట్ నర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్‌యాదవ్, ముచ్చర్ల యాదగిరి, రవీందర్‌గౌడ్,ఆంధ్ర రాజేష్,మాజి ఎంపిపి సదానందం,గోవింద్ రవి, ఒరుగంటి యాదయ్య,పాల్గొన్నారు.



# పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

**దేవరకొండ, ప్రభాత వార్త, నవంబర్ 28:** బహుజనులందరూ మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ఆశయ సాధన కోసం కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భం గా గురువారం పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. దేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. బడుగు ,బలహీన ,అన్నగారిన వర్గాల కోసం, మహిళల విద్య ,అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు అని పేర్కొన్నారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి పూలే అని తెలిపారు. నేటి యువత సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాలు ఐక్యతతో ఉద్యమించి సామాజిక న్యాయం, రాజ్యాధికారం దిశగా నడవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చోల్లేటి భాస్కరాచారి, అంకం చంద్రమోళి, లావుడియా భాష నాయక్, తోటపల్లి శ్రీను, శారద, గుద్దేటి సైదులు, పున్న వెంకటేష్, రాసమల్ల నాగయ్య, ముసిని సత్యం, రామావత్ మోతిలాల్, లింగంపల్లి గోవిందు, కానుగుల మధు, కానుగుల యాదయ్య, గోలు మల్లయ్య, లింగంపల్లి రమేష్ తదితరులు ఉన్నారు,



## నల్లగొండ వార్త



# డిసెంబర్ 5లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాటితో మంత్రి రివ్యూ మీటింగ్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** నవంబర్ 28నల్లగొం డజిల్లాలో ధాన్యం కొనుగోళ్ళను డిసెంబర్ 5లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ ఇలా త్రిపాటితో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిసెంబర్ 5 లోగా కొనుగోళ్ళను పూర్తి చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులులు

బొమ్మరబోయిన కేశవులు



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 28** సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ భారతదేశం జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ నల్లగొణ్డ సెంటర్లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం డాక్టర్ కేశవులు మాట్లాడుతూ పూలే గొప్ప సంఘసంస్కర్త బీసీల సంక్షేమానికి ఎంత కృషి చేశారని ఆయన సతీమణి సావిత్రి పూలే విద్యావంతురాలుగాచేసి మహిళలు కూడా విద్యా వంతులు కావాలని గుర్తు చేశారు తెలంగాణ ప్రభుత్వం జరిపిస్తున్న బీసీల కులగణన మరియు డేటా ఎంట్రీ పారదర్శకంగా జరగాలని జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ ఫలాలు అందరికీ అందాలెని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మేకల శ్రీహరి నోముల క్రాంతి యాదవ్ తాళ్ల నిరంజన్ ఎస్.కె హుస్సేన్ వేదాన్షా దయాకర్ తదితరులు పాల్గొన్నారు

# పరీక్షలు ప్రారంభం

**నార్కట్‌పల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త** నల్లగొండ కేంద్రంలోని వివిధ పరీక్షా కేంద్రాలలో ఎంజియు డిగ్రీ 1,3,5 సెమిస్టర్ల పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. పరీక్షలను సజావుగా నిర్వహించాలని, కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్‌లకు గురువారం ఆయన తగు సూచనలు చేశారు. పరీక్షల ప్రారంభం సందర్భంగా పలు పరీఓఆ కేంద్రాలను ఆయన స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వరుని కళ్యాణం

*వలిగొండ నవంబర్ 28 ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయం పద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగినది. మండలంలోని సుంకిశాల గ్రామంలో ప్రవాస భారతీయుడు పైళ్ళ మల్లారెడ్డి సాధన నిర్మించిన వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామి అమ్మవార్ల కళ్యాణం యాదగిరిగుట్ట పూజారి కారంపొడి లక్ష్మీనరసింహ శాస్త్రి అర్చక బృందం మంత్రోత్సవాలతో నిర్వహిస్తున్న కళ్యాణనికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు ఆలయ నిర్మాణదాత పైళ్ల మల్లారెడ్డి సాధన దంపతుల కుటుంబ సభ్యులు అందజేశారు. స్వామి కళ్యాణానికి స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణదాత పైల్ల మల్లారెడ్డి సాధన దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. సుంకిశాల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో వలిగొండ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. వలిగొండ నుండి సుంకి శాల మీదుగా కాటేపల్లి వరకు డబల్ డోర్ నిర్మాణం పనులకు నిధులు మంజూరి అయ్యాయని త్వరలోనే టెండర్లు ప్రకటించి పనులు ప్రారంభిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి వైద్య పరిరక్షణకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ వాకిటి అనంతరెడ్డి స్థానికులు రాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.







# నెలవారి పెన్షన్ పెంపును వెంటనే అమలు చేయాలి.

## సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట్ నరసయ్య డిమాండ్.

*మోత్కూర్ నవంబర్ 28 ప్రభాతవార్త.*

అధికారంలోకి వచ్చిన వెంటనే నెలవారి పెన్షన్లను పెంచుతామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ అమలు. చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు డిమాండ్ చేశారు గురువారం పానుగుల రమేష్ అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూగత ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, వివిధ వర్గాల పెంక్షన్లలను పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, పదకొండు నెలలు గడచినా, ఇప్పటి వరకు పెంక్షన్ల పెంపు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. గత తీళిళీ ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్, బోధకాలు బాధితులు, డయాలసిస్, పేషేంట్ లకు నెలకు రూ 2116 ల చొప్పున ప్రతినెలా అందించిందని, గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెంక్షన్లను నాలుగు వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, దివ్యాంగులకు 6 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించిందని, కాని అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా, పెంక్షన్ గురించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించ్చారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం పెంక్షన్ లను పెంచి, ఆశగా ఎదిరి చూస్తున్న లబ్ది దారులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పులిపలుపుల మల్లేశం, మామిడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు





# ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనలు , బైకు ర్యాలీలు

*భువనగిరి రూరల్ నవంబర్ 28 ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో గురువారం మండల అధ్యక్షులు చీరిక సురేష్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు, సమావేశానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పైన రాష్ట్ర పార్టీ సూచన మేరకు డిసెంబర్ 1 నుండి 6 తేదీ వరకు జిల్లా,మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, బైక్ ర్యాలీల ద్వారా వివిధ గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాలని ఎండగట్టాలని నిర్ణయించారు. ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి ఆరు హామీలను అమలు కాకపోవడంతో పేద ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, రైతుబంధు ,మహిళలకు,యువతకు నిరుద్యోగ భృతి,2 లక్షల రుణమాఫీ, ఆడపిల్లలకు స్కూటీలు, అధికారంలోకి వస్తే 100 రోజులలో అమలు చేస్తానని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం పై తీవ్ర నిరసన కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు తెలియజేశారు, అధికారులకు ఎమ్మెల్యేలకు సమన్వయం లేకపోవడం వలన రైతాంగం పండించినటువంటి వరి ధాన్యం మూడు నెలల నుంచి కొనుగోలు చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా, ముట్టడి కార్యక్రమాలు నిర్వహించాలని, చేపడుతున్న కార్యక్ర మాలలో కార్యకర్తలు, యువత, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాటూరు అనిల్ కుమార్, బిజెపి మాజీ అధ్యక్షులు మట్ట ఆంజనేయులు, వడ్డబోయిన వెంకటేష్, ఉపాధ్యక్షులు బబ్బూరి సురేష్, కార్యదర్శి శ్రీనివాస్, ఎస్టి మోర్చా నాయకులు ధరావత్ వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.




## భువనగిరి వార్త



# బీబీనగర్ సందర్శించిన బీహార్ పంచాయతీరాజ్ బృందం

*బీబీనగర్ నవంబర్ 28, ప్రభాతవార్త:*

బీహార్ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ బృందం గురువారం బీబీనగర్, కొండమడుగు పంచాయతీ పరిధిలో పర్యటించారు. బీహార్ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం





ఎన్ ఐ ఆర్ డి క్షేత్ర పర్యటన శిక్షణ కార్యక్రమాలను అందించింది. బీహార్ బృందానికి చెందిన 40 మంది బ్లాక్ పంచాయతీ రిసోర్స్ ఆఫీసర్లకు మండల పరిషత్ సందర్శించారు. మండల స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలన వ్యవహారాలు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధికి సంబంధించి తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం జరిగిన అభివృద్ధి పనులపై శిక్షణ అందించాలని కోరడంతో మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ ఐ ఆర్డి శాఖ అధికారులు శిక్షణ అందించారు. కొండమడుగు గ్రామపంచాయతీ గ్రామ క్షేత్ర పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి, అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్, డిపిఓ సునంద, ఎమ్మెస్ ఓ సుభాషిణి, ఎం పి ఓ మజీద్, పర్యవేక్షకులు హరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

*భువనగిరి రూరల్ నవంబర్ 28 ప్రభాతవార్త :*

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దుర్గావతి లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ జ్యోతిరావుపూలే సంఘసంస్కర్తగా వారు సమాజానికి చేసిన చేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం ,జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉడుత భాస్కర్ ,కొల్లోజు సతీష్ ,మంగు నర్సింగరావు ,కల్లూరి జహంగీర్ ,పెంటబోయిన నాగరాజు ,బండారి శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు..



# మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో పనిచేయాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*

సంఘసంస్కర్త, సమసమాజ స్థాపకులు మహాత్మజ్యోతిబాపూలే స్ఫూర్తితో అయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. మహాత్మజ్యోతిబాపూలే 134 వర్ధంతి సందర్భంగాతమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాడిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్‌తో కలిసి మాట్లాడుతూ కుల వివక్షత, అంటరానితనం రూపుమాపడం బడుగు, బలహీనవర్గాల సంక్షేమంతో పాటు, వారికి అన్ని రంగాల్లో సమానహక్కుల కల్పనే ధ్యేయంగా అవిశ్రాంత పోరాటం చేసిన మహాయోధుడన్నారు. పూలే ఆశయ సాధన స్ఫూర్తితోముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను చేపట్టిందని, అదే విధంగా మహిళల అభ్యున్నతి కోసం కొరకు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పూలే సతీమణి సావిత్రిపూలే మహిళల విద్య కొరకు ఎంతో కృషి చేశారన్నారు. అదే విధంగా మహాత్మాజ్యోతిబాపూలే వర్ధంతిసందర్భంగా అయన విగ్రహానికి దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లపట్ల వెంకన్న అధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి సంఘసంస్కర్త జ్యోతిబాపూలే చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అదే విధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడపట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్ అధ్వర్యంలో మహాత్మజ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉబ్బపల్లి భాస్కర్, దైద కిరణ్‌కుమార్, అవిరెండ్ల సందీప్‌కుమార్, పోలేపాక సురేందర్, ఉబ్బపల్లి శంకర్, దైద గోపి, నరేష్, రాజ్‌కుమార్,సురేష్,



శరత్‌కుమార్, పవన్, రమేష్, కొత్తపల్లి మణి, కెవిపిఎస్ నాయకులు రెమడాల పరుశురాములు,కోడిరెక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డులో నేతాజీహైస్కూల్‌లో జ్యోతిబా పూలే 134వ వర్ధంతిని నిర్వహించిన అనంతరం అయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, బిసి సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, బిసి సంఘం నాయకులుచేగొండి మురళీయాదవ్, ఉపాధ్యాయులు భీమ్లానాయక్, హరి, నూరి, అలివేలు, సునీత, కళ్యాణి, జబీన్, వసంత తదితరులు పాల్గొన్నారు.



# నిర్ధేశిత లక్ష్యాలను అధిగమించిన వ్యవసాయ మార్కెట్ కమిటి

## మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి వెంకటేశం

*మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*

మార్కెటింగ్‌శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మార్కెటింగ్ ఫీజు వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాలను అధిగమించినట్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి ఉన్నతశ్రేణి కార్యదర్శి ఈ వెంకటేశం తెలిపారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ ఫీజు వసూళ్లలో భాగంగా 2905లక్షలకు గానుకు3106.84 లక్షల మార్కెట్ ఫీజును వసూలు చేసిందన్నారు. అదే విధంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2832.54లక్షల గాను అక్టోబర్‌నాటికి 1525.75లక్షలను వసూలు చేసిందన్నారు. అదే విధంగా 2023-24 సీజన్లో ధాన్యం కొనుగోళ్లలో భాగంగా 14082850.27క్వింటాళ్లను ప్రస్తుతం అక్టోబర్ నాటికి 631828 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల సౌకర్యార్థం



మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్‌కమిటి పలు రకాల సేవలు అందిస్తుందని, అందులో భాగంగానే మార్కెట్‌యార్డ్‌లోనే ఫాక్స్ అధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు కావాల్సిన టార్పాలిన్లు, ప్యాడిక్లీనర్, వేయింగ్‌స్కేల్, తాగునీరు, రాత్రిపూట టవర్‌లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ మేరకు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-2 కార్యదర్శి రఘుపతిరెడ్డి, సహాయ కార్యదర్శి బాల్‌శెట్టి మధుబాబుగౌడ్,శ్రీకాంత్, సుజాత, శ్రీహరి, రమా, చెన్నానాయక్, పురం రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల గురుకులంలో అకస్మికంగా తనిఖీ

## వంట గది అపరిశుభ్రంపై కలెక్టర్ ఇలా త్రిపాఠి అగ్రహం

*మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*

చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం దామరచర్ల మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ అఫ్‌గ్రేడ్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ అకస్మికంగాతనిఖీ చేశారు. భోజనశాల, స్టోర్‌రూమ్‌లను పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడంతో అగ్రహం వ్యక్తం చేశారు. వంట చేసే ప్రదేశాన్ని శుభ్రంగాఉంచుకోవాలని హెచ్చరించారు. తరగతి గదుల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించి సమాధానాలు రాబట్టారు. గురుకులంలోనిసమస్యలపై ఆరా తీశారు. చదువుతోనే మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తారని, చదువును ఎవరు నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. బాలికలు విద్యలో ప్రతిభ కనబరిచి భవిష్యత్‌లోమంచి జీవితాన్ని పొందాలని కోరారు. శీతాకాలంలో చలి



ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకొని వేడి వేడి అహారం స్వీకరించాలని సూచించారు.పాఠశాల పరిసరాలు పరి శుభ్రంగా ఉంచాలని వ్యర్థాలన్నీ ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు.వారి వెంట తహశీల్దార్ జవహర్లాల్, అర్‌సిఓ లక్ష్మయ్య, మండల విద్యాధికారి బాలాజీనాయక్, ప్రిన్సిపల్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆత్మ రక్షణకే కరాటే.

*త్రిపురారం.ప్రభాతవార్త:*

బాలికల ఆత్మ రక్షణ కొరకే కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ ను నేర్చుకోవాలని మండల విద్యాధికారి ఆర్ రవి నాయక్ తెలిపారు. ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మ రక్షణ ప్రశిక్షణ కార్యక్రమంలో భాగంగా 14 నుండి ఫిబ్రవరి 13 వరకు నీలాయిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినుల ఆత్మరక్షణ,ఆత్మవిశ్వాసం, మానసిక శారీరక ఎదుగుదలకు దోహదపడే ఈ కార్యక్రమం మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్వాహకులకు విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ రావు, ఉపాధ్యాయులు సైదా, వెంకన్న, విజయ్ కుమార్, కిరణ్, అండాలు, హిమబిందు తదితరులున్నారు.






## దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ అధ్యక్షులు కెసిఆర్ చేపట్టిన 2009 నవంబర్ 29 దీక్షా స్ఫూర్తితో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అవల ంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటిఆర్ పిలుపుతో ఈనెల 29న నల్లగొండ పార్టీ అధ్వర్యంలో చేపట్టనున్న దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు.గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పార్టీ అధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి మిర్యాలగూడ నుండి నల్లగొండవరకు బైక్ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఏడాది పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలనువిస్మరించి, 6గ్యారంటీలలో అమలులో పూర్తి విఫలమైనందున ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా నిర్వహించే దీక్షా దివాస్ కార్యక్రమానికిపార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అన్నిస్థాయి కార్యవర్గాల బాధ్యులతో పాటు అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు, అభిమానులు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

### -జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

*మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*



విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్‌కుమార్ అన్నారు.మిర్యాలగూడ పట్టణంలోని పలు విత్తన విక్రయ షాపులను గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డీలర్లు విక్రయించిన విత్తనాలకు రశీదులు తప్పని సరిగా రైతులకు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మిర్యాలగూడమండలం ఉట్లపల్లి గ్రామంలో నారుమడులను పరిశీలించారు. నారుమడులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,యాజమాన్య పద్ధతులపైరైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎడిఎ దేవ్‌సింగ్‌నాయక్, మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్, ఎఈఓ గోపి, రైతులు చందర్‌రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త*

ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్ అన్నారు. గురువారం అడవిదేవులపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ వారి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ డాక్టర్లు మధులత, వైష్ణవి, మెడికల్ ఇంచార్జి హరీష్‌రెడ్డి, రవి, అపోలో హాస్పిటల్ మార్కెట్ ఇంచార్జి సజ్జల రాజిరెడ్డి, రాజిరెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ ను అకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాధికారి

*తిరుమలగిరి నవంబర్ 28 ప్రభాతవార్త.*

తక్షణమే విద్యార్థులచే ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయాలని మండల విద్యాధికారి ఐ శాంతయ్య అన్నారు గురువారం నాడు అనంతారం మోడల్ స్కూల్ ను అకస్మాతంగా తనిఖీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఫుడ్డు తయారుచేసిన తర్వాత ప్రధానోపాధ్యాయులు లేదా ఇంచార్జ్ మొదటగా భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించవలెను ఆయన తెలిపారు. వంట తయారు చేస్తున్న ప్రాంగణంలో పరిశుభ్రత పాటించవలెనని. వంట నిర్వాకులు కూడా పరిశుభ్రతను పాటించవలెనని, వంటలు పాఠశాల ప్రాంగణంలోనే తయారు చేయవలసిందిగా ఆయన కోరారు. ఫుడ్ కమిటీల వివరాలు ఎం ఆర్ సి కి పంపించవలసిందిగా ఆయన సూచించారు విద్యార్థులు కూడా పరిశుభ్రతను పాటించవలసిందిగా ఆయన తెలిపారు పరిశుభ్రమైన నాణ్యమైన కూరగాయలు, వంట



సామాగ్రి పరిశుభ్రముగా ఎప్పటికప్పుడు సరి చూసుకోవాల్సిందిగా ఆయన అన్నారు మధ్యాహ్న భోజనం విషయంలో అవసరం మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఆ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ ఎంఎల్ఓ శ్యామ్ ఉపాధ్యాయులు పంట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మ జ్యోతిభా పూలే 138 వ వర్ధంతి వేడుకలు

*తిరుమలగిరి నవంబర్ 28 ప్రభాతవార్త*

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 138 వ జయంతి వేడుకలను తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో పూలే అధ్యయన వేదిక, బి సి సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఘనముగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పూలే అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఎనలేని సేవ చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిభా పూలే అని కొనియాడారు. వారి ఆశయాలను ముందుకు తీసుకుపోయి ఆయన కోరుకున్న అందరికీ విద్య, సమాన హక్కులు, బానిసత్వం లేని సమాజం కొరకు అందరూ కృషి చేయాలి అని పిలుపునిచ్చారు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడేసి నిర్బంధాన్నికొనసాగిస్తున్న కాలం లో వారి ముందుకు తీసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి కందుకూరు సోమన్న మాదిగ జై భారత్ బి సి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి, బి సి సంక్షేమ సంఘం సూర్యాపేట



జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డి శంకర్, బి సి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పోరెళ్ళ లక్ష్మయ్య, తిరుమలగిరి పట్టణ అధ్యక్షుడు ముద్దంగుల యాదగిరి, గిలకత్తుల హనుమాన్, మద్దూరి రాములు, వంగరి సోమకృష్ణ వంగరి వెంకన్న, పోలబోయిన లింగయ్య, పులిమాటి వెంకన్న, కస్తూరి కృష్ణ, ఎనగందుల రవి, పాల్గొన్నారు.

# నేడు జరిగే దీక్ష దివాస్ ను విజయవంతం చేయండి

*మద్దిరాల /నవంబర్ 28: ప్రభాతవార్త :*

భారత రాష్ట్ర సమితి సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో నేడుజరిగే దీక్ష దివాస్ కార్యక్రమమును విజయవంతం చేయాలని భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ పిలుపునిచ్చారు . గురువారం నాడు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీక్ష దివాస్ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు నాయకులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలనికోరారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి, మండల సర్పంచుల



ఫోరం మాజీ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, జిలకర చంద్రమోళి, దామర్ల వెంకన్న, వడ్డానం మసూదన్, మల్లు కళింగారెడ్డి, మారండి యాకయ్య, ఉమామహేశ్వర్, అమృతా రెడ్డి, బి ఎస్ ముదిరాజ్, మల్యాల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయల పెన్షన్ పథకం వెంటనే అమలు చేయాలి

*తుంగతుర్తి.నవంబర్ 28. ప్రభాతవార్త*

వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయల పెన్షన్ పథకం అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చి అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం లో 55 శాతం మంది వ్యవసాయ కార్మికులు గా జీవిస్తున్నారని. వారికి ఎలాంటి రక్షణ లేదని చాలీచాలని కూలితో అర్ధాకలితో అలమటిస్తున్నారని అన్నారు సంవత్సరం మొత్తం పనులు దొరకక. అందులో దొరికిన రోజు సరియైన వేతనం లభించక చాలీచాలని కూలీలతో జీవిస్తున్నారని అన్నారు. ఇంట్లో ఆర్థిక ఇబ్బందుల వలన తమ పిల్లలను స్కూలుకు పంపలేక బాల కార్మికులుగా మారుస్తున్నారని. కావున ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు అందజేసి. మూడు ఎకరాల లోపు భూమి కలిగిన వారిని కూడా వ్యవసాయ కార్మికులుగా గుర్తించాలని వారికి సంవత్సరానికి 12 వేల రూపాయల పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను



నెరవేర్చకపోవడంతో ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేయకపోతే ప్రజలు సరియైన సమయంలో స్పందిస్తారని హెచ్చరించారు. ఈ పథకాన్ని వెంటనే అమలు చేయకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులుగొడ్డలి నరసయ్య. వేరుపుల లక్ష్మన్న. మామిడి సుధాకర్. రాయిరాల రాజేష్ కుమార్. శీలం లింగయ్య. రాయపురం రామ్మూర్తి. ఆకారపు యాకూబ్. శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు


## సీసీ కెమెరాలపై అవగాహన

*తుంగతుర్తి.నవంబర్ 28. ప్రభాతవార్త*

ప్రతి ఇంటి యజమాని సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సీఐ శ్రీను నాయక్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో వ్యాపారస్తులకు సీసీ కెమెరాల ఉపయోగం గురించి అవగాహన కల్పించి మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానమని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలను అరికట్టవచ్చునని అన్నారు ప్రతి ఒక్కరూ తమ దుకాణాల వద్దా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి కుమార్. వ్యాపారస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# సూర్యాపేట వార్త



## ఐకెపి కేంద్రాల పరిశీలించిన తహసిల్దార్

*తిరుమలగిరి నవంబర్ 28 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని కోట్యా నాయక్ తండాలోని ఐకెపి కేంద్రమును తాసిల్దార్ బి.హరిప్రసాద్ పరిశీలించారు. సన్న ధాన్యం ను కాంటాలు గురువారం నాడు చేయించారు రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వము నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని ఆయన సూచించారు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర బోనస్ ధనులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ప్రతి రైతు ధాన్యాన్ని మట్టి తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యమైన మద్దతు ధరలను పొందాలని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుజిత్ రెడ్డి ఏఈఓ లక్ష్మీ చైతన్య సీసీ విజయలక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంటాలను వేగవంతం చేయాలి తాసిల్దార్ అమిన్ సింగ్

*మద్దిరాల/ నవంబర్ 28: ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కాంటాలను వేగవంతం చేయాలని తాసిల్దార్ అమీన్ సింగ్ అన్నారు. మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు త్వరగా మ్యాచరు వచ్చే విధంగా వడ్లను పల్చగా ఆరబెట్టుకోవాలని కాంటాలు వేగమంతం అయ్యేవిధంగా కేంద్ర నిర్వాహకులకు రైతులు సహకరించాలని సూచించారు. వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి కేంద్ర నిర్వాహకులు కాంటాలు వేసిన బస్తాలను లారీలను తెప్పించుకొని లోడు చేసి మిల్లులకు పంపియాలని అన్నారు అనంతరం బుక్స్ వెరిఫికేషన్ చేశారు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి రైతులకు బిల్లులు పడేవిధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఐకెపి కొనుగోలుదారులు పాల్గొన్నారు

## కెజిబివి ఉద్యోగుల నిరసన

*మోతె.. నవంబర్ 28 ప్రభాతవార్త...*

మోతే మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో బోధనా సిబ్బంది మరియు బోధనేతర సిబ్బంది తమకు మినిమం టైమ్ స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించడం తదితర సమస్యల పరిష్కారించాలని భోజన విరామ సమయంలో ..తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి పాఠశాల ప్రత్యేక అధికారిని శ్రీదేవి మాట్లాడుతూ కేజీబీవీ, యు ఆర్ ఎస్, మరియు సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు చాలీ చాలని వేతనంతో శ్రమ దోపిడీకి గురవుతున్నామని, కుటుంబాలు గడవడం చాలా కష్టంగా ఉన్నదని, కావున మాకు శ్రమ తగిన వేతనం అయిన మినిమం టైమ్ స్కేల్ ప్రకటించాలని, మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మిగతా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల లాగా సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంధ్యాదేవి, రజిని, శైలజ, ఎల్లమ్మ, కోటేశ్వరి, శ్రీలక్ష్మీ, మల్లీశ్వరి, రమాకళ, నీల, సరిత, విజయలక్ష్మి, టీ. సుజాత, డి. సుజాత, ఇందిరమ్మ, రమణ, అరుణ, రాధిక, నాగలక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# శుభ్రమైన భోజనం అందించాలి

రాజాపేట, నవంబర్ 28 ప్రభాతవార్త

విద్యార్థులకు శుభ్రమైన, రుచికరమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. గురువారం రాజాపేట మండలం లోని నెమిల ప్రాథమిక పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. వంట సరుకులను పరిశుభ్ర మైన పాత్రలలో నిల్వ చేసుకోవాలని, వంటగది పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి తెలియజేశారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు శుభ్రమైన



పౌష్టికాహారాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ , ఉపాధ్యాయులు మమత, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకురాలు సుజాత,రజిత తదితరులు పాల్గొన్నారు

# ఫారం కోళ్లలో డేంజర్ బ్యాక్టీరియా

### రాజపేట ఎన్ఐఎన్ సైంటిస్ట్ సంయుక్త కుమార్ రెడ్డి

రాజాపేట, నవంబర్ 28 ప్రభాతవార్త

ఫారం కోళ్లపై పరిశోధన చేసిన ఎన్ఐఎన్ సైంటిస్టు( సాంకేతికాధికారి ) నేరెళ్లపల్లి సంయుక్త కుమార్ రెడ్డి రాజపేటకు చెందిన వ్యక్తి. కోళ్ల ఫారాలలో పెంచే కోళ్లకు యాంటీబయాటిక్ అతి వినియోగంతో డేంజ ర్ బా ్య క్టీరియా వృద్ధి చెంది వాటిని తినే మనుషుల ప్రాణాలకే హాని జరుగుతుందని రాజపేట కు చెందిన ఎన్ ఐ ఎన్ సైంటిస్ట్( సాంకేతికాధికారి ) నేరెళ్లపల్లి సంయుక్త కుమార్ రెడ్డి వివరించారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో అమ్మే బాయిలర్ కోళ్లలో యాంటీ బయాటిక్స్ తట్టుకునే ప్రమాదకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతున్నట్లు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సైంటిస్ట్ సంయుక్త కుమార్ రెడ్డి చెప్పారు. ఫారం కోళ్లలో అవసరమున్నా లేకున్నా యాంటీబయోటిక్స్ విచక్షణారహితంగా ఇవ్వడంతో వాటిలో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) వృద్ధి చెందుతుందని



నిర్ధారించారు. ఇలాంటి చికెన్ సరిగ్గా ఉడికించకుండా తింటే మనుషుల్లో వృద్ధి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కోళ్ల రెట్టలను మరో సైంటిస్ట్ డాక్టర్ శోభి బేలేరి తో పలుమార్లు పరిశోధన చేస్తే ఈ విషయం బయటపడిందన్నారు. ఇట్టి ప్రమాదకరమైన బ్యాక్టీరియాను 95 శాతం నాశనం చేయాలంటే చికెన్ ను బాగా ఉడికించాలని సంయుక్త కుమార్ రెడ్డి చెప్పారు. రాజపేట మండలం నరసాపురం గ్రామానికి చెందిన సంయుక్త కుమార్ రెడ్డి ప్రస్తుతం రాజపేట మండల కేంద్రంలో నివాసం ఉంటున్నారు. సైంటిస్ట్ (సాంకేతిక అధికారి) సంయుక్త కుమార్ రెడ్డి ని అభినందిస్తూ తమకు గర్వంగా ఉందని ఈ సందర్భంగా రాజపేట మండల ప్రజలు తెలిపారు.

# ఆలయంలో ఘనంగా సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు

రాజాపేట, నవంబర్ 28 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం కార్తీక మాసం పర్వదినం పునస్కరించుకొని ఆలయంలో శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం చే సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసంలో ఆలయాల్లో వ్రతాలు ఆచరించడం వల్ల పుణ్యఫలం అని ఆలయ అర్చకులు సౌమిత్రి రఘునాథ చార్యులు తెలిపారు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతకల్పం గురించి భక్తులకు రమ్య మనోహరంగా వివరిస్తూ శ్రీ స్వామి వారి వ్రతం చేయడం వల్ల కలిగే శుభ ఫలితాలను ఈ స్వామివారి ఐదు కథలను భక్తులకు తెలియపరుస్తు ఈ స్వామివారి లీలలను భక్తులకు తెలిపారు భక్తులు శ్రీ స్వామి వారి కథను శ్రావణం చేస్తూ భక్తి



పారవశ్యంలో మమేకమై శ్రీమన్నారాయణ గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగింది, శ్రీ అయ్యప్ప మాలధారణ స్వాములు ఉసిరి చెట్టు వద్ద దీపారాధన చేసి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర భజరమండలి భక్త బృందం చే సామూహిక కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప మాలధారణ స్వాములు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యం

.ఆలేరు నవంబర్ 28 ప్రభాతవార్త

పేద విద్యార్థులకు మెరుగైన ఉచిత విద్య అందించడమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. గురువారం రాత్రి పట్టణ కేంద్రంలోని వెనకబడిన తరగతుల బాలుర (మహాత్మ జ్యోతిరావు పూలే) వసతి గృహాన్ని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ ను క్షేత్రస్థాయిలో సందర్శించారు. విద్యార్థుల తో మాట్లాడి వారికున్న సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్ లోని తరగతి గదులు, కిచెన్, వాష్ రూములు, నీటి సౌకర్యం, బియ్యం, ఆహారం, కూరగాయలు, పండ్లు పరిశీలించి నాణ్యతగా ఉన్నాయా లెవా అని పరిశీలించారు. విద్యార్థుల భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమకు శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని దుప్పట్లు అందజేయాలని కోరారు. చలి తీవ్రత దృష్ట్యా తమకు వేడి నీరు



అందించాలని విద్యార్థులు ప్రభుత్వ విప్ ను కోరారు. తమ వసతి గృహంలో సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేసి, ఉన్నత విద్యకు సహకరించాలని కోరారు. అనంతరం ఆయన వసతి గృహం నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. బీర్ల ఫౌండేషన్ తరపున విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. వసతి గృహము కార్పొరేటర్ స్థాయిలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధు సుధన్ రెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, కంద్రాజ్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, ముద్దికొండ శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, మల్లెల శ్రీకాంత్, తుంగ కుమార్, కుళ్ళ నర్సింహులు, పర్మి నరేష్ పాల్గొన్నారు.




# ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరి గుట్ట పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు బూడిద జానీ మాదిగ ఆధ్వ ర్యంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గానికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ నాయకుడు మంద శంకర్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం నిర్వహించగా, ఆగస్టు 1తారీకు నాడు సుప్రీం కోర్టు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పును ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిదంగా మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీలను ఏర్పాటు చేసుకొని వారిని సన్మానం చేయడం జరిగిందని తెలియజేశారు. మండల అధ్యక్షుడుగా ఆకారపు లక్ష్మీనారాయణ మాది గ, అధికార ప్రతినిధిగా వద్దిగాళ్ల రాజు మాదిగ, మండల ఉపాధ్యక్షులుగా గోపి నాగరాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట 3వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్ మాది గ,బూడిద నాగరాజు మాదిగ గారు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలు చరిత్రను మరచిపోకుండా చూడాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్

రాజాపేట, నవంబర్ 28 ప్రభాతవార్త



తెలంగాణ జాతిపిత గా పిలవబడుతున్న కెసిఆర్ చేసిన త్యాగాలు, పోరాటాలు, రాష్ట్ర సాధన భవిష్యత్తు తరాలు చరిత్రను మర్చిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తపై ఉందని మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. గురువారం ఆయన రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న దీక్ష దివస్ కార్యక్రమానికి తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో రాజపేట మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జరిగె ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరుమలేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గారకుంటపాలెం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు(రెవిన్యూ )కలెక్టర్ శ్రీనివాస్

మాడుగులపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త :

మాడుగులపల్లి మండలం గారకుంటపాలెంలోని సెర్ప్(ఐ.కె.పి) సెంటర్, పీపీసీ (ప్యాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్ )దాన్యం కొనుగోలు సెంటర్ను గురువారం అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ) శ్రీనివాస్ సందర్శించి బుక్స్ వేరిఫై చేసి ట్యాబ్ ఎంట్రీ పరిశీలించారు నాణ్యత ప్రమాణాల ప్రకారం(ఎఫ్ ఏక్యూ) ఉన్నటువంటి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని తెలియజేశారు ట్యాబ్ ఎంట్రీ, బిల్స్ సబ్మిషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు ,డిఎం సివిల్ సప్లయ్స్ ,ఏపీఎం చంద్రశేఖర్,(విఓఎ) సోమయ్య కొనుగోలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# రహదారి భద్రత నిబంధనలు అందరూ పాటించాలి

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 28.*

రోడ్లమీద ప్రయాణిస్తున్నప్పుడు రహదారి భద్రతానిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హుజూర్నగర్ పట్టణ ఎస్సై జి.ముత్తయ్య, ప్రిన్సిపల్ పోసాని వెంకట రమణారావులు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఆధ్వర్యం లో సేఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులతో కలిసి నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొని వారు మాట్లాడుతూ ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను సక్రమంగా పాటిస్తే చాలా రోడ్డు ప్రమాదా లను అరికట్టవచ్చు అన్నారు. అతి తొందర, పరిమితికి మించిన వేగం వల్లే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు మైనర్ల డ్రైవింగ్ ను కట్టడి చేయాలని ఈ విషయంలో పోలీసుశాఖ దృష్టి సారించిందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా



ప్రతి ఒక్కరూ పోలీసులు, ట్రాఫిక్ సిబ్బందికి బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణంలో వాహనదారులకు గులాబీ పూలను అందించి హెల్మెట్ ధరించాలని విద్యార్థులు కోరారు. డీన్ ప్రేమ్ సాగర్, తిళీ. రమేష్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే సరైన మద్దతు ధర

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త,నవంబర్ 28*

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే నిర్ణయించిన మద్దతు ధర, బోనస్ రైతులకు లభిస్తుందని వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీధర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన రైతు పండుగ కార్యక్రమములో భాగంగా గురువారం స్థాని కవ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో రైతుపండగ వేడుకలు వ్యవసాయ మార్కెట్ అధికారులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ 2024 2025 ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వ ఏర్పాటుచేసిన ఐ.కె.పి, పి.ఎ.సి. యస్ ల కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల యొక్క ధాన్యం కొనుగోలు కొనసాగుతుందన్నారు.. వ్యవసాయ మార్కెట్ కార్యాలయము ద్వారా రైతు లకు టార్పాలిన్లు, తేమచూసే యంత్రాలు, తూకము యంత్రాలు, ధాన్యం శుభ్రపరచు యంత్రాలు, ధాన్యం వలుచు పరికరాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సన్న రకం ధాన్యంమునకు కనీస మద్దతు ధర క్వింటాల్ ఒక్కంటికి రూ2,320 ల తోపాటు అదనంగా బోనస్ రూ.500/ అందిస్తున్నామన్నారు. ఈ ఖరీఫ్ లో నేటి వరకు 17 మంది రైతుల ధాన్యం 4250 బస్తాల ధాన్యం మార్కెట్ యార్డులో నిల్వ ఉంచామన్నారు. తాము పండించిన పంటకు అధిక ధర పొందాలనుకునే రైతులు తమ ధాన్యమును



వ్యవసాయ మార్కెట్ గోదాం లో నిల్వ చేసుకోవచ్చు అని తెలిపారు.. కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ హుజూర్ నగర్ పరిధిలోని చింతలపాలెం మండల కేంద్రంలో గల 2 పత్తి మిల్లుల ద్వారా గత ఏడాది 2313 మంది రైతుల నుండి 59,854 క్వింటాళ్ళు పత్తి కొనుగోలు చేశామని తెలిపారు . ఈ ఏడాది ఇప్పటి వరకు 543 మంది రైతుల నుండి 13,306 క్వింటాళ్ళు పత్తి కొనుగోలు చేయడం జరిగిందన్నారు.. రైతులు పండించిన పత్తి చివరి వరకు సి.సి.ఐ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, లాభాసాటి విధానములు, వివిధ పంటల ఉత్పత్తులపై అవగాహన వంటి ప్రభుత్వ రైతులకు వ్యవసాయ అనుబంధ శాఖల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తృతీయ శ్రేణి కార్యదర్శి ఎం ఏ గని సూపర్వైజర్లు ప్రతాప్. మోహన్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## నేడు నేరేడుచర్లలో మంత్రి ఉత్తమ్ పర్యటన

*నేరేడుచర్ల నవంబర్ 28 ప్రభాతవార్త*

రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ఈనెల 29న శుక్రవారం నేరడుచర్లలోపలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి తెలిపారు, మంత్రి పర్యటనపై ఆయన గురువారం హైదరాబాదులో ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ26 కోట్ల రూపాయలతో నేరేడుచర్ల దుపాడు రోడ్డు, 20 కోట్ల రూపాయలతో వివిధ గ్రామాల గ్రామీణ రహదారులను బీటీ రోడ్లుగా మంచినీటి సరఫరా అమృత్ పథకం ద్వారా 11 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అనంతరం స్థానిక మార్కెట్ యార్డు లో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల లోపల నేరేడుచర్ల మండలం లో 60 కోట్ల రూపాయల గ్రామీణ రహదారులకు నిధులు మంజూరు చేయించినందుకు



నేరేడుచర్ల పట్టణ మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు, ఈ శంకుస్థాపన కార్యక్రమాలకునేరేడుచర్ల పాలకీడు మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, మంత్రిని కలిసిన వారిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, పాలకీడు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, పాలకీడు మాజీ సర్పంచ్ బైరెడ్డి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# నేడు హుజూర్ నగర్ నియోజకర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న మంత్రి ఉత్తమ్

*హుజూర్ నగర్ టౌన్,ప్రభాత వార్త, నవంబర్28*



రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం హుజూర్ నగర్ నియోజకర్గంలో పర్యటిం చనున్నారు. కార్యక్రమంలో భాగంగా ముందు గా హుజూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హెలికాప్టర్ ద్వారా వచ్చి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను సందర్శి ంచనున్నారు. కొన్ని నెల క్రితం హుజూర్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలకు చిరోక కోటి రూపాయలు ప్రకటించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ సందర్భంగా కళాశాలలో చదువుత ున్న ప్రిన్సిపాల్ అధ్యాపకులతో పాటు విద్యార్థుల తో మాట్లాడుతారు. అనంతరం నియోజకవర్గంలోని పాలకీడు మండలంలోని అలింగాపురం లో అలింగాపురం గరిడేపల్లి వరకు రూ.3కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం నేరేడుచర్ల లో పలు బీటీ రోడ్ పనులు ప్రారంభించడంతోపాటు, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకం కింద పట్టణంలో ప్రజలకు త్రాగు నీరు అందించే పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రైతులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. శుక్రవారం జరిగే మంత్రి పర్యటన ఏర్పాట్లను ఆర్డిఓ వి శ్రీనివాసులు, తాసిల్దార్ నాగార్జున రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామారావు తదితరులు పరిశీలించారు

## హుజూర్ నగర్ వార్త

### శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ట్రాఫిక్ పై అవగాహన ర్యాలీ

*నేరేడుచర్ల నవంబర్ 28 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల ఆధ్వర్యంలో ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ట్రాఫిక్ పై స్థానిక ప్రధాన వీధుల్లో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, ఎస్ ఐ రవీందర్, కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి లు ట్రాఫిక్ నిబంధనల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ శ్రీధర్, డీజీఎం సుధాకర్, ఆర్ ఐ సుజిత, కోఆర్డినేటర్ నాగేందర్, డైరెక్టర్ నాగేందర్, ప్రిన్సిపల్ దేవరశెట్టి సత్యనారాయణ, డీన్ విజయకృష్ణ, శ్రీవిద్య, నాగేశ్వరరావు, మురారి శెట్టి రమేష్ఉపాధ్యాయునిఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

### రెట్టింపు పెన్షన్ల హామీనిఅమలు చేయాలి

*నేరేడుచర్ల నవంబర్ 28 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం కన్నా రెట్టింపు పెన్షన్ పంపిణీ చేస్తామని ఎన్నికలలో ఇచ్చిన హామీని అమలు చేయాలని బి ఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకుడు రాపోల్ నవీన్ డిమాండ్ చేశారు, ఆయనగురువారం నేరేడుచర్ల దిర్శించర్ల లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పింఛన్ కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధుల ను, వికలాంగులను, వితంతువులను పరామర్శించి నిరసన ప్రదర్శనలో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ ని రెట్టింపు చేసి నెలకు 4000 ఇస్తామని వికలాంగులకు 6000 చేస్తామని ఎన్నికల్లో ఆర్భాటంగా ప్రకటించి ఎన్నికల్లో లబ్ధి పొందగానే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఆసరా పెన్షన్ దారులను ముప్పు తిప్పలు పెడుతున్నారని విమర్శించారు, 28వ తారీకు వచ్చినా నేటికీ పెన్షన్ ఇవ్వకపోవడం విచారకరమన్నారు, ప్రతినెలా ఒకటవ తేదీ నుంచి 5వ తేదీ వరకు లబ్ధిదారులకు పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ లు అమలు చేసినప్పుడే ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకోవాలని అన్నారు రామస్వామి, మహిళా నాయకురాలు కాసాని అంజమ్మ తదితరులు పాల్గొన్నారు

### అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసనం

*నేరేడుచర్ల నవంబర్ 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నాలుగవ వార్డులోని అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు గురువారం అన్నప్రాసనం ,దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ నాల ుగవవార్డ్ కౌన్సిలర్ భాష ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ అంగన్వాడి స్కూల్ టీచర్ పాపమ్మ మైనార్టీ నాయకులు జానీ పాషా తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు



# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, నవంబర్ 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం ఒరగంటి భాస్కర్–లావణ్య దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, సుర్వి నర్సింహాగౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొడిగె బాలక్రిష్ణ, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాధం, చింతల సుధాకర్‌రెడ్డి, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహా, కుంటల



శశికాంత్, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి తదితరులున్నారు.

# అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు త్వరగా పూర్తి చేయాలి

*చౌటుప్పల్, నవంబర్ 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో అంసపూర్తిగా మిగిలిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు గురువారం పార్కును సందర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చౌటుప్పల్‌లో ఫ్లై ఓవర్ బ్రిడ్జీ నిర్మాణం చేపడుతున్న తరుణంలో సర్వీసు రోడ్డు వెంట ఉన్న చిరు వ్యాపారులు ఇబ్బందులకు గురౌతున్నారని, వారికి ప్రత్యామ్నయంగా పార్కు పూర్తి స్థాయిలో నిర్మాణం జరిగి ఉంటే బాగుండేదన్నారు. కాంగ్రెస్‌కు ఓట్లు వేసి చౌటుప్పల్ అభివృద్ధిని మరో పదేళ్ల వెనక్కు నెట్టారన్నారు. ఈ సమావేశంలో దూడల భిక్షం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, దాసోజు భిక్షమాచారి, కట్ట కృష్ణ, ఊడుగు



యాదయ్య, వెంకటేశం, కాసుల వెంకటేశం, పబ్బు వంశీ, ఉష్కాగుల నాగరాజు, ఎల్లంకి పాండు, మారగోని గణేష్, కానుగు శేఖర్, ఒరగంటి భానుప్రకాష్, కొండూరు దుర్గయ్య, గోశిక నరహరి, బతరాజు లింగస్వామి, చిరు వ్యాపారులు బోదుల యాదగిరి, నూనె నర్సమ్మ, శ్యామల రాజేశ్వరీ, మాస సుధాకర్, పాలకూరల అండాలు, పుష్పమ్మ, ఎడ్ల మంజుల, బోయ పాపమ్మ, మామిళ్ల యాదయ్య, కె.నర్సింహా తదితరులున్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోరెడ్డి వసంతను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

*మాడుగులపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త :*

నవంబర్ 15న కార్తీక పౌర్ణమి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత శివాలయంలో పూజా కార్యక్రమంలో మాడుగులపల్లి మండలం, పోరెడ్డిగూడెం గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ పోరెడ్డి కోటిరెడ్డి సతీమణి పోరెడ్డి వసంత పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవ శాత్తు చీరకు దీపం అంటుకోవడంతో తీవ్ర గాయాలపాలయింది. ఈప్రమాదం లో45 శాతం గాయాల పాలైన వసంతను చికిత్స నిమిత్తం హైదరాబాద్ మలక్‌పేట్ యశోదఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ



ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు బుధవారం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోరెడ్డి వసంతను పరామర్శించారు. అనంతరం ఆమె భర్త, తాజా మాజీ సర్పంచ్ పోరెడ్డి కోటిరెడ్డిని వసంత ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# సిపిఎం 21వ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

*మాడుగులపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త :*

డిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే సీపీఎం పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల పక్షాన పాలకులు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నిరంతరం ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నటువంటి ఎర్ర జెండాకు అండగా అణగారిన వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో ఈ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్లెముల శ్రీకర్, గడగోజు వెంకటాచారి నాయకులు మునగాల నారాయణరెడ్డి, మాడుగుల యాదయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, నవంబర్ 28 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా 8వ రోజు గురువారం కాటం రాజుగౌడ్–మౌనిక, కాసుల శివ–నిశాంతి, పబ్బు వినోద్‌కుమార్–పూజితల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్ తదితరులున్నారు

# సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

నల్గొండ జిల్లామిర్యాలగూడ పట్టణంలో డిసెంబర్ 2, 3,4 తేదీల్లో నిర్వహించే జిల్లా 21వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుదిబీ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా మహాసభల సన్నాహక సమావేశంలో వాల్ పోస్టర్ ను పార్టీ మండల కార్యదర్శి దైద శీ నుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ పట్టణంలో ని ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3, 4 తేదీలలో ప్రజా సమస్యల పరిష్కార కోసం చేపట్టిన ప్రజా ఉద్యమాలు, వాటి ఫలితాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేకవిధానాలపై చేపట్టే సమరశీల పోరాటాలకు కార్యాచరణ రూపొందించనున్న ట్లు తెలిపారు. పార్టీ అధిరథ మహారాజులు పాల్గొనే ఈ మహాసభలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు రామచంద్రు, అంజయ్య, వెంకన్న, ఇద్దయ్య తదితరులున్నారు.




## చౌటుప్పల్ వార్త

# ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ ఉచిత వైద్య శిబిరాలు

*చౌటుప్పల్, నవంబర్ 28 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండల వ్యాప్తంగా దివీస్ యాజమాన్యం ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మౌళిక సదుపాయాలు, వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని డా॥జయంత్ అన్నారు. చిన్నకొండూరు, పెద్దకొ ండూరు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో సుమారు 208 మంది చిన్నారులకు వైద్య పరీక్షలను నిర్వహించి దివీస్ సమకూర్చిన ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు యాదగిరిరెడ్డి, శిరీష, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, దివీస్ అధికారులు



ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

*గుండాల, నవంబర్ 28 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజలను కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాహిత్య కళాకారులు గురువారం రెండు బృందాలుగా చౌటుప్పల్ మండలంలోని ఎస్.లింగోటం, మందోళ్లగూడెం, నేలపట్ల గ్రామాలు, రెండో బృందం గుండాల మండలంలోని గుండాల, పెద్ద పడిశాల, వస్త కొండూరు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా మాల మహానాడుకు మాలలు తరలి రావాలి



*చౌటుప్పల్, నవంబర్ 28 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్దమని మాల మహానాడు రాష్ట్ర నాయకులు చేపూరి నర్సింహా అన్నారు. గురువారం చౌటుప్పల్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 341 రద్దు చేసే అధికారం సుప్రీంకోర్టుకు లేదని, పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టం చేసిన తర్వాత జనాభా ప్రాతిపధికన, జన గణన చేసిన తర్వాతనే వర్గీకరణ చేపట్టాలన్నారు. వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో మాలలు ఒక్క తాటిపైకి వచ్చారని, అధిక సంఖ్యలో సింహ గర్జనకు తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఎడ్ల లింగస్వామి, యనమల్ల నాగరాజు, ఆవుల గణేష్, కట్టా శంకర్, సరిపెల్లి యాదయ్య, సాతిరి రమేష్, వల్లబోతు భాస్కర్, సాతిరి సత్యం, సుంకరి హరినాధ్ తదితరులున్నారు.

## సమసమాజ స్థాపన స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే

*బీబీనగర్ నవంబర్ 28, ప్రభాతవార్త:*

సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి. వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే అని కులవివక్ష వ్యతిరేక పోరాటం సంఘం జిల్లా కమిటీ నాయకులు మంద కిరణ్ అన్నారు. మండల కార్యాలయంలో ఆ సంఘం మండల నాయకులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళ్ళు అర్పించారు. మాట్లాడుతూ ఒక భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో సహా అనేక రంగాలకు ఆయన కృషి విస్తరించిందన్నారు. మహాత్మా జ్యోతిరావు గారిని ఆదర్శంగా తీసుకొని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు ఓల్దాసు శ్రవణ్ కుమార్, చింతపట్ల రమేష్, ఎల్ల స్వామి, విష్ణు,కుమార్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి

*గుండాల నవంబర్ 28 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సెక్షన్ ఆఫీసులో మహాత్మ జ్యోతిరావు పూలే 189వ వర్ధంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లైన్ స్పెక్టర్ కూరాకుల అంజయ్య మాట్లాడుతూ బడుగు ,బలహీన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడిన మహనీయుడు ,సామాజిక ఉద్యమకారుడు, అక్షరమే ఆయుధంగా చేసుకొని తన భార్యకు ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది అనేక పాఠశాల నెలకొల్పి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతి బాబు పూలేనని కొనియాడారు .ఈ కార్యక్రమంలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మోత్కూర్ సబ్ డివిజన్ సబ్ ఇంజనీర్ కొల్లోజు వేణు ,వెల్మజాల లైన్ మెన్ ఏ. శేఖర్, ఆర్టిజన్ దశరథ, గుండాల ఏ ఎల్ ఎం బాలకృష్ణ ,ఆర్టిజన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే.

*మోత్కూర్ నవంబరు 28 ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసిన వ్యక్తి జ్యోతిరావు పూలే దంపతులని మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహ రెడ్డి బీసీ సంఘం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవిశెట్టి ఆవిలిమలు అన్నారు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు సత్యసాయి ఆశ్రమాన్ని స్థాపించి వెనుకబడిన కులాలకు మహిళలకు ఎనలేని సేవలు అందించారని బీసీ కులగరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి సర్వే నిర్వహించడం అభినందనీయమని వారు కొనియాడారు రాబోయే స్థానిక సంస్థల వరకు బడుగు బలహీన వర్గాల వారికి అవకాశాలు చాలా మెరుగుపడతాయని వారు అన్నారుకమిషనర్



శ్రీకాంత్ బి సి విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నరసింహ కాగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు మండల నాయకులు బయ్యని రాజు సుధాగాని పాండు కూరాకుల అంజయ్య కూరెళ్ల ఉప్పలయ్య స్వామీ రాయుడు హన్మకొండ నరసింహా చారి బుర్ర రాము పోచం యాదగిరి పాల్గొన్నారు

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*బీబీనగర్ నవంబర్ 28, ప్రభాతవార్త:*

విద్యార్థుల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాగనూరు స్కూల్లో మళ్లీ ఫుడ్ పాయిజన్ దురదృష్టకరమని, ఇప్పటికే రాష్ట్రంలో 48 మంది విద్యార్థులు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల మరణాలు ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యలేనని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో దేశానికే దిక్సూచిక నిలిచిన తెలంగాణ గురుకులాలు కాంగ్రెస్ ఏడాది పాలన లోనే అస్తవ్యస్తంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు గురుకులాల సంక్షేమ హాస్టలపై నమ్మకం పోతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్వి పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నా, జక్కి నర్సింహ్మా, బాధిని రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఫార్మారంగంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

*భువనగిరి రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త ::*

మండల పరిధిలోని రాయగిరి యూనిటీ ఫార్మసి కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు గురువారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మా రంగం ఎంతో విశిష్టమైనదని . ప్రతి విద్యార్థి ఈ రంగంపై అవగాహన కలిగి ఉండాలని,భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని, తమ విజ్ఞానాన్ని పెంపొందించుకొని పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సోమచంద్రుడు, పల్లె గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పిజీ కళాశాల ప్రిన్సిపాల్ సరిత, ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ జయకర్, ఏవో సునీత, లెక్చరర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## వైభవంగా కార్తీక మాసోత్సవములు, ఆకాశ దీపోత్సవములు

*మేళ్లచెరువు నవంబర్ 28 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆ లయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీకోదండ రామా లయంలో గురువారం కార్తీక మాసోత్స వములు, ఆకాశ దీపోత్స వములు, దీప పూజలు, కార్తీక పురాణాలు, కార్తీక దామోదరునికి ప్రత్యేక అభిషేకములు,దైవ నామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నరగిరి నాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తు ల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచం ద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పొరపాట్లు లేకుండా నమోదు చేయాలి - తహసిల్దార్ జ్యోతి

*మేళ్లచెరువు నవంబర్ 28 ప్రభాతవార్త*

స్థానిక తహసిల్దార్ కారా ్యలయంలో గురువారం జరిగిన సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్ల సమావేశంలో తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడుతూ సర్వే కుటుంబ వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా శ్రద్ధగా నమోదు చేయాలని, ప్రతి కుటుంబంలో తెలిపిన వివరాలన్నీ క్షుణ్ణంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పనిసరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలన్నారు. డేటా ఎంట్రీ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సమావే శంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

*డిండి, నవంబర్ 28, ప్రభాతవార్త*

2024 జన విజ్ఞాన వేదిక ద్వారా నిర్వహించిన సైన్స్ జిల్లా స్థాయి సంబరాల్లో డిండి ఆదర్శ పాఠశాల విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభను కనబరిచారు. ఆర్కపల్లి సిరి టీం ప్రథమ బహుమతి సాధించి డిఆర్ డిఓ పిడి శేఖర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి జి అందుకున్నారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపల్ నారాయణరెడ్డి అధ్యాపక బృందం గ్రామ ప్రజలు అభినందించారు.



# భీమ లింగం, మూసి ఐ లెవెల్ వంతెన స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

*వలిగొండ నవంబర్ 28 ప్రభాతవార్త :*

మండలంలోని సంగం గ్రామం మూసిలోని భీమ లింగం,బ్రిడ్జి నిర్మాణ అభివృద్ధి పనులను గురువారం స్థానిక శాసన సభ్యులు కుంభం కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, భీమలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ నెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పునర్జీవ పాదయాత్ర సందర్భంగా భీమ లింగం అభివృద్ధి పనులకు రెండు కోట్ల రూపాయలు కేటాయించారు. అదేవిధంగా మూసి హై లెవెల్ వెంటనే నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వగా ఆయా పనులనిర్మాణాల పనులకు స్థల పరిశీలనచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కేవలం 20 రోజుల్లోనే దేవాలయ అభివృద్ధికి, బ్రిడ్జి నిర్మాణం కోసం పూనుకున్నాడని అన్నారు. పూర్వం విష్ణుకుండీల పరిశీలనలో ఇంద్రపాల నగరం రాజధానిగా ఉన్న సమయంలో నిర్మించిన పవిత్రదేవాలయం భీమలింగేశ్వర స్వామి అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిభీమలింగేశ్వర స్వామి ఆశిస్తులతోనే రాష్ట్ర ప్రజల సాగు, త్రాగునీటి, ఆయురారోగ్యాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా భీమ లింగం సమ్మేళనం మూడు నదుల సంఘం అని అన్నారు. ఈ కార్యక్రమంలోఅర్కిటెక్కర్లు ధనుంజయ్,మాయాంక్ ఆనంద్, ఈఈ కుర్షిద్, డీఈ లావణ్య, ఏఈ అర్జున్, ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్,పబ్బు ఉపేందర్ బోస్, తుమ్మల యుగంధర్ రెడ్డి, గరిసె రవి,బత్తిని సహదేవ్,చిట్టెడి జనార్దన్ రెడ్డి,బద్దం సంజీవరెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి,వాకిటి అనంతరెడ్డి, బాతరాజు బాల నరసింహ,గుండు దానయ్య,కాసుల వెంకన్న, కొండూరు సాయితదితరులు పాల్గొన్నారు.





## బొల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు**

*భువనగిరి రూరల్ నవంబర్ 28 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని బొల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఇంగ్లీష్ బోధించి వ్రాయించారు. ఇంగ్లీషులో విద్యార్థులు వెనకబడి ఉండడం గమనించి, విద్యార్థులు కనీసం ఒక్క పదం చదవకపోవడం, సరిగ్గా వ్రాయకపోవడంతో ఉపాధ్యాయుల పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉందని అన్నారు.వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ఇంగ్లీష్ తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని ఆదేశించారు. విద్యార్థులు చదువే మార్గదర్శకంగా చేసుకొని ఉన్నత స్థాయిలో ఉంటే తమ తల్లిదండ్రులకు సమాజంలో గౌరవం పెరుగుతుందని అన్నారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండు, ఉపాధ్యాయులు మున్ని, పద్మలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టల్స్ లో ప్రతి రోజు ఆహారాన్ని పరిశీలన చేయాలి

**మెనూ ప్రకారం ఆహరం అందించాలి....**

**సంక్షేమ భవనాల మైనర్ రిపేర్స్ వెంటనే పూర్తి చేయాలి.....**

**హాస్టల్స్ లో అందరు క్రమశిక్షణ తో మేలగాలి.....**

**కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్...**

*సూర్యాపేట నవంబర్ 28 ప్రభాతవార్త*

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ నందు విద్యార్థుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఈ రోజు ఐడిఓసి సమావేశ మందిరం నందు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఫ్రీ పోస్ట్ మెట్రిక్యులేషన్ హాస్టల్స్ సంక్షేమ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలోకలెక్టర్ తేజస్ మాట్లాడుతూ వసతి గృహాల సంక్షేమ అధికారులు స్థానికంగా ఉంటూ ప్రతి రోజు హాస్టల్స్ ను పరిశుభ్రంగా ఉంచాలని , విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, త్రాగునీరు ఫిల్టర్ చేసి అందించాలని, మిషన్ భగీరథ నీరు వచ్చే హాస్టల్స్ నందు లీకేజీ సమస్య లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ భవనాలలో ఉన్న హాస్టల్స్ నందు శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్ల సమస్య లేకుండా చూసుకోవాలని ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే రిపైర్స్ చేయించాలని, అలాగే ప్రైవేటు భవనాల్లో రిపేర్స్ ఉంటే యజమానితో చెప్పి చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు భోజనాలు, టిఫిన్స్ తయారు చేయు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట తయారు చేసే మహిళలు చేతులను, వంట పాత్రలను శుభ్రంగా డిటర్జెంట్ తో కడగాలని, బియ్యం లో పురుగులు లేకుండా చూసుకోవాలని వంటలలో వాడు సరుకులు గడువు తేదిని పరిశీలించి వాడాలని, వంటలకు ఉపయోగించు నీరు బయటకు వెళ్లే విధంగా చూసుకోవాలని, ఆహారాన్ని తయారు చేశాక ఫుడ్ కమిటీ వారు క్వాలిటీ, మెనూ ప్రకారం ఉన్నదా లేదా అని రుచి చూసి చూడాలని కలక్టర్ అధికారులను ఆదేశించారు. హాస్టల్ గదుల కిటికీల తలుపులు మంచిగా ఉండాలని వాటికి మెస్సు జాలీలు అమర్చుకోవాలని, ఎలక్ట్రికల్ సమస్యలు లేకుండా చూసుకోవాలని కలక్టర్ తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన చందుపట్ల వార్డెన్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ నందు ర్యాగింగ్ సమస్య లేకుండా చూసుకోవాలని, ప్రతి హాస్టల్ నందు ఫిర్యాదుల బాక్సులు పెట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రీ మెట్రిక్ హాస్టల్స్ నందు మైనర్ రిపేర్లు నిమిత్తము ఒక లక్ష రూపాయలు కేటాయించు చున్నానని, వెంటనే రిపేర్లు చేయించుకోవాలని హాస్టల్ వార్డెన్ లను ఆదేశించారు. మిగతా హాస్టల్స్ అనగా ఎస్సీ ఎస్టీ సొంత భవనాలకు బడ్జెట్ కేటాయింపులు జరిగిన వాటికి రిపేర్లు వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలేక్టర్ పి. రాంబాబు,ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ అధికారులు లత, శంకర్, అనసూర్య జిల్లాలోని ఫ్రీ, పోస్ట్ మెట్రిక్యులేషన్ హాస్టల్స్ సంక్షేమ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పది గంటల వరకు పాఠశాల తాళం తీయని వైనం

*మాడుగులపల్లి, నవంబర్ 28 ప్రభాత వార్త:*

మాడుగులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయిన్ గేటు తాళం ఉదయం పది గంటల వరకు తీయక పోవడంతో ఉదయం తొమ్మిది గంటలకు పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు గోడలు దూకి, సందు, గోందుల నుంచి పాఠశాలకు వెళుతుండడం ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలల పనితీరుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఈ విషయంపై మాడుగులపల్లి మండల విద్యాధికారిణి వెంకటమ్మను వివరణ





కోరగా ఆమె మాట్లాడుతూ గతంలో ఉన్న అటెండర్ బదిలీపై వెళ్లగా ప్రస్తుతం పాఠశాలకు అటెండర్, నైట్ వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్ లేక విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఇబ్బందులు పడుతున్నట్లు, అంతేకాక పాఠశాల విద్యార్థులకు, ఉపాద్యాయులకు మంచినీళ్లు ఇచ్చేవారు కూడా లేని పరిస్థితి నెలకొందన్నారు. గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు, స్థానిక ఎమ్మెల్యేకు, స్థానిక జడ్పీటీసీలకు వినతిపత్రం అందచేసిన ఏ ఒక్కరు పట్టించుకోలేదన్నారు. ఇదే పాఠశాల ఆవరణంలో ఉపాధి హామీ కార్యాలయం, ఫైబర్ నెట్ కార్యాలయం, అంగన్వాడీ స్కూల్, మండల ఎంఆర్‌సీ కాంప్లెక్స్, ప్రైమరీ స్కూల్ ఉండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నట్లు ఎంఈవో పేర్కొన్నారు. ఇకనైనా పాఠశాలకు అటెండర్, రికార్డు అసిస్టెంట్, నైట్ వాచ్‌మెన్‌లను నియమించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణ స్థల పరిశీలన

*వలిగొండ నవంబర్ 28 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యాభివృద్ధికి జిల్లాకు ఒక్క ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మిస్తామని అందుకు స్థల పరిశీలన చేయాలని ఆదేశాలు జారీ చేయగా గురువారం మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో సర్వేనెంబర్ 580లో గల భూమిని స్థానిక శాసన సభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డిలు స్థలాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణువుగా ఉన్న స్థలాన్ని, స్థలంపై ఎటువంటి అభ్యంతరాలు ఉండ



కూడదని, సర్వే నెంబర్ల వారిగా నివేదిక త్వరితగతిన అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐలు కరుణాకర్ రెడ్డి, మనోహర్ స్థానికులు పాశం సత్తిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేత్రపర్వం.. రుద్రయాగ మహోత్సవం

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

హైద్రాబాద్ అల్కాపురి, ఆర్కే పురంలో గల విద్యాశక్తిపీఠం ఆధ్వర్యంలో కార్తీకమాస రుద్ర యాగ మహోత్సవంలో భాగంగా వేదపండితులచే రుద్ర ఏకాదశిలో భాగంగా రుద్రాబిషేకం, రుద్ర క్రమార్చన, సహస్ర దీపాలంకరణ సేవలు కార్యక్రమాలు గురువారం నేత్రపర్వంగా జరిగాయి. అనేక మంది భక్తులు శ్రీస్వామి వారి సేవలో పాల్గొని తరించారు. శ్రీవిద్యాశక్తిపీఠ వ్యవస్థాపకులు నారాయణం చక్రవర్తిశర్మ పర్యవేక్షణలో వైదిక ఆచార్యులుగా శనగల ఫణిశర్మ అర్చకులుగా వ్యవహరించారు. అర్చకుల మంత్రోచ్చరణాలకు భక్తులు తన్మయత్వంతో పులకరించి పోయారు. కర్లపాలెం లక్ష్మీకామేశ్వరి, సర్వభోమారావు జిల్లా న్యాయ మూర్తులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో వజ్జ సుధా కర్‌శర్మ, దడిగం రామ్ సుధాకర్‌శర్మ, నిరంజన్ దేశాయ్, ఉప్పల అనిల్ కుమార్ దంపతులు, హరిహర రుద్రవీణ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా చైర్మన్ ఉప్పల బాలసుబ్రహ్మణ్యశర్మ, రాయప్రోలు రాఘవశర్మ, భవితమ్మ, కొణికి రాఘవేంద్రశర్మ, నాగార్జునశర్మ, రజని, యాంకర్ శిల్పికా, అర్పిత, సాయి కిరణ్‌శర్మ, తేజ, రాకేష్, సురేష్, లలిత, విజయ్, దుర్గ, మంజుల, శివ, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ పరిశీలన ఏఐకేఎంఎస్ బృందం

*తిరుమలగిరి నవంబర్ 28 ప్రభావతవార్త*

అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ ను సందర్శించినైనది. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు మార్కెట్లో సుదీర్ఘకాలం పెండింగ్లో ఉన్నాయని ప్రతినిధి బృందానికి చెప్పడం జరిగింది. తూకాలలో మోసం రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించడం ప్రతినిధి బృందం ప్రత్యక్షంగా చూడనైనది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మందరి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ జిల్లాలో రెండవ పెద్ద మార్కెట్ ఉంది అన్నారు. ఈరోజు మార్కెట్ కు 199 మంది రైతులు 5736 క్వింటాల ధాన్యం తెచ్చారు, కానీ ధర మాత్రం 1800 నుండి 2200 వరకు కొనుగోలు చేస్తున్నారు అని అన్నారు. ఇదేంటని అని అడిగితే రేపు 1600 ఉంటుంది అని రైతులను బలవంతం చేస్తున్నారని రైతులు వాంబోతున్నారు అలాగే సన్నలకు ప్రభుత్వం ఇచ్చిన 500 బోనస్ 48 గంటలలో రైతులకు అందించాలని అన్నారు మార్కెట్లో పనిచేసే వారికి నీరు భోజనాలు సక్రమంగా లేవు అన్నారు రైతులకు కనీసం వసతులు కల్పించి రైతులను ఆదుకోవాలని అన్నారు అలాగే రైతు పండించిన దొడ్డు వడ్లకు కూడా బోనస్ చెల్లించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు



ధరల చట్టాన్ని ఈ పార్లమెంటు సమావేశాలలో బిల్లు పెట్టి అమలు చేయాలని అన్నారు. అలాగే పంట పొలాలకు నాసిరకం విత్తనాల కంపెనీలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని అన్నారు. లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, నాయకులు పోలేబోయిన లింగయ్య భయం లింగయ్య, జాజుల సామేలు, కునుకుంట్ల సైదులు, పోలేబోయిన కిరణ్, దేసోజు మధు, దేవయ్య, పరుశురాం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివాసు పురస్కరించుకొని విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

*తుంగతుర్తి.నవంబర్ 28. ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష దివాస్ రోజును పురస్కరించుకొని గురువారం మండల పరిధిలోని బండ రామారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయానికి కెసిఆర్ గారి నాయకత్వంలో సంపన్న వర్గాల ప్రజలు తిరుగుబాటు చేశారని కెసిఆర్ గారు చేసిన ఆమరణ నిరాహార దీక్ష దీక్ష దివాస్ ఒక చారిత్రాక ఘట్టమని. అతని పోరాటాన్ని యువతరానికి తెలియ చేయాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు. విద్యార్థుల తల్లిదండ్రులకు. మంచి పేరు తేవాలని అన్నారు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ పలస వెంకన్న ఉపాధ్యాయులు. హాకీమ. కోటయ్య. గీత. జీఉప సర్పంచ్ పులుసు ఇందిరా ఉప్పలయ్య. వెంకన్న. లింగయ్య. తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

*తుంగతుర్తి. నవంబర్ 28. ప్రభాతవార్త*

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త. ఉద్యమకారుడు. సంఘ సేవకుడు జ్యోతిరావు పూలే అని అన్నారూ. బాల్యవివాహాలను వ్యతిరేకించడమేకాకుండా. వితంతువుల పునర్వివాహానికి బాటలు వేసిన మహానుభావుడని గుర్తు చేశారు సామాజిక అసమాన తలపై అలుపెరగని పోరాటం చేసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని అన్నారు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడని సమాజంలో కుల వివక్షత పై అంటరానితనంపై పోరాటం చేసి వెనకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు మరియు మహిళలకు విద్యాభ్యాసం కల్పించడంలో దేశంలోనే



ఆదర్శవంతమైన పాత్ర పోషించాడని అన్నారు మహిళలకు. రాజకీయంగా. సామాజికంగా. ఎన్నో హక్కులు కల్పించిన నేత జ్యోతిరావు పూలే అని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని బానిసత్వం లేని సమాజం కో రకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్. గోపగాని శ్రీనివాస్. పులుసు వెంకటనారాయణ గౌడ్. ఎండి నజీరుద్దీన్. పెదబోయిన అజయ్ కుమార్. కొండ రాజు. గోపగాని రమేష్. గొప్పగాని వెంకన్న. అశోక్. తదితరులు పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*మద్దిరాల/ నవంబర్ 28 ప్రభాతవార్త :*

రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో గురువారం నాడు మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రేసు లింగయ్య ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు లక్షల 5000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని నిరుపేదలకు సీఎం సహాయనిధి ఒక గొప్ప వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భవాని లింగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు మామునూరి ఉపేందర్ గౌడ్, లింగంపల్లి మహేష్, చల్ల శ్రీను, లింగాల సోమయ్య, చామకూరి రామచంద్ర, పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి ఆర్డీవో వేణుమాధవ్ మోతె..

*నవంబర్28, ప్రభాతవార్త..*

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరగాలని సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మామిల్లగూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంను, నామవరం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంను, బల్లు తండా మాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగిందని, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. సంబంధిత అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ధాన్యం కొనుగోళ్ల తీరును పర్యవేక్షణ చేయాలని



సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించి, సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపాలన్నారు. అనంతరం కొనుగోలు కేంద్రాల నిర్వహకుల తో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం కు వెళ్లి సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ డేటాను పరిశీలించి అధికారులను అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంఘమిత్ర, ఎంపీడీవో ఆంజనేయులు, ఏపిఎం వెంకయ్య, ఏవో అరుణ, ఏఈఓ లు, సి సి లు, తదితరులు పాల్గొన్నారు

# కనీస వేతనం చెల్లించాలి



*మద్దిరాల /నవంబర్ 28: ప్రభాతవార్త:*

మినిమం టైం స్కేల్ కనీస వేతనం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల ప్రధాన కార్యదర్శి డి రమేష్ అన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు మధ్యాహ్నా భోజనం విరామం సమయంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బోధన సిబ్బంది బోధ నేతర సిబ్బంది కి ఉద్యోగ భద్రత కల్పించాలని చాలీచాలని వేతనాలతో శ్రమ దోపిడికి గురవుతున్నామని ప్రభుత్వం కనీస వేతనం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ అధికారి తేజశ్రీ, బిక్షం, ఆర్ రమేష్, ఉపాధ్యాయునిలు శైలజ తదితరులు పాల్గొన్నారు

# ఐఏఎల్ రాష్ట్ర రెండవ మహాసభను విజయవంతంచేయాలి

*తుంగతుర్తి.నవంబర్ 28. ప్రభాతవార్త*



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ (ఐ ఏ ఎల్) రాష్ట్ర రెండో వమహాసభ పోస్టర్ను గురువారం తుంగతుర్తిబార్ అసోసియేషన్ అధ్యక్షు లు. (ఐ. ఏ. ఏఎల్ ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30 డిసెంబరు ఒకటో తేదీన జరగనున్న రాష్ట్ర రెండవ మహాసభలో హైకోర్టు న్యాయమూర్తులు అదేవిధంగా సీనియర్ న్యాయవాదులు పాల్గొంటారని అన్నారు. న్యాయవాదుల సమస్యలపై ఈ మహాసభలో చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొనిఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో (ఐ. ఏ ఏ ఎల్) జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగ్గు లోతు రాజారాం న్యాయవాదులు. బి సతీష్. బానోత్ ప్రతాప్. పులిచెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పశువుల షెడ్డు కు శంకుస్థాపన


*మోతె... నవంబర్ 28 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో మంజూరైన పశువుల షెడ్డు కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ శ్రీహరి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండూరు సత్యం, మాజీ ఉప సర్పంచ్ కటికం శ్రీను, నూకల అప్పిరెడ్డి , కటికం రాములు, అంబాల సైదులు, కొండూరి ఉపేందర్, మధుసూదన్, కటికం దుర్గయ్య, కటికం సురేష్ , తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి చెక్కు పంపిణి

*గరిడేపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త :*



మండలంలోని కీతా వారి గూడెం గ్రామానికి చెందిన షేక్ ముజ్జీర్ అనారోగ్యంతో చికిత్స పొందగా బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 60 వేల రూపాయల చెక్కును గురువారం మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా అందజేశారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆశీస్సులతో బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఈ చెక్కు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు షేక్ ముజ్జీర్ మంత్రి ఉత్తమకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ నాయకులు షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకతను పాటించాలి

*అదనపు కలెక్టర్ శ్రీనివాస్.త్రిపురారం. ప్రభాతవార్త:*



ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన సన్న రకం ధాన్యం కొనుగోళ్ల కొరకు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్ళ చేపట్టాలని అదనపు కలెక్టర్( రెవిన్యూ) జె శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఫాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరీష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఫాక్స్ సీఈఓ కే నర్సయ్యను కొనుగోళ్ల వివరాలు, ట్రక్ షీట్లు, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు, సన్న రకం దాన్యం వివరాల నమోదు తదితర అంశములను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించినఅనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు, ప్రతిక్వింటా టాకు 500 రూపాయల బోనస్ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా రైతులకు అవగాహనకల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే దాన్యం రాశుల నాణ్యతప్రమాణాలను నిర్దేశించి,సీరియల్ గా ఎప్పటికప్పుడు కాంటాలు వేసి మిల్లులకు తరలించాలన్నారు. సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ ని సంప్రదించాలన్నారు.

## .ప్రజలందరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

*త్రిపురారం.(ప్రభాతవార్త:*

ప్రజలందరూ సుఖ సౌఖ్యాలతో మానవతా విలువల్ని పాటిస్తూ దైవ సేవను చేస్తూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులుకుందూరు జయవీర్ రెడ్డి అన్నారు.మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిఆలయ ప్రాంగణంలో నూతనంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న23 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహ భూమి పూజ కార్యక్రమం లో 108 మంది వివిధ రకాల మాలాధారణ స్వాములతో కలిసి శంఖకు అభిషేకం చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికి వేద పండితుల వేదమంత్రోచరణల వేద ఆశీర్వచనాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, వైస్ చైర్మన్ బుసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ లు అనుముల శ్రీనివాస్ రెడ్డి, సారెడ్డి సైదిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య, అనంతరెడ్డి, ఫాక్స్ చైర్మన్ అంబటి వెంకటరెడ్డి, నాయకులు గుండ్లపల్లి వెంకటరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి జన్మదిన వేడుకలు

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 28*



హుజూర్ నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని సాయి బాబా దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిసేవా సమాజ మండలి ఆధ్వర్యంలో పుట్టినరోజు కేక్ కట్ చేసి పంచిపెట్టి అనంతరం సాయిబాబా కల్యాణ మండపంలో భక్తులకు,పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో త్రిపురమల్ల అంజయ్య, నాల్గవ వార్డ్ కౌన్సిలర్ ఒగురంటి నాగేశ్వరరావు కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పశువుల సంరక్షణపై రైతులు అవగాహన పెంచుకోవాలి

*గరిడేపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త :*



పశువులను పెంచే రైతులు వాటి సంరక్షణపై అవగాహన పెంచుకోవాలని డి ఎల్ డి ఏ ఈవో డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండల పరిధిలోని సర్వారం గ్రామంలో గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల సంరక్షణ పై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, గేదెలకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా సరైన సమయంలో చికిత్స అందించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 80 గేదెలకు, 120 దూడలకు చికిత్స అందించారు. అనంతరం దూడలకు నట్టల మందును పంపిణీ చేశారు కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ నరేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ లింగయ్య తోపాటు పలువురు గోపాల మిత్రులు, మైత్రి సభ్యులు, రైతులు ు పాల్గొన్నారు

## రోడ్డు వేయాలని గ్రామస్తుల ధర్నా.

*మఠంపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త.*



మండలంలోని చౌటపల్లి గ్రామంలో రోడ్డు సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే అధికారులు రోడ్డు వేయించేందుకు చర్యలు తీసుకోవాలని గురువారం గ్రామస్తులు రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు మట్టపల్లి వెళ్లే రహదారి గుంతలు పడడంతో ఇటీవల అధికారులు కంకరతో గుంతలు పూడ్చారు వచ్చి పోయే వాహనాలతో విపరీతంగా దుమ్ము లేచి రోడ్డు పక్కన ఉండేందుకు వీలు లేకుండా ఉందని అధికారులు వెంటనే రోడ్డు వేయించాలని గ్రామస్తులు కోరారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. నవంబర్ 28 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు గురువారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగాజ్యోతిరావుపూలేవర్ధంతి

*నేరేడుచర్ల నవంబర్ 28 ప్రభాతవార్త*



సామాజిక న్యాయ స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని గురువారం నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా సంఘాల , స్థానిక ప్రధాన కూడలి వద్ద ఎమ్ ఆర్ పి ఎస్ లఆధ్వర్యంలో వేరువేరుగా ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయా కార్యక్రమాల్లో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ ఎస్ సి,ఎస్ టి మైనారిటీ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీ న లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి యువజన విభాగం మండల అధ్యక్షుడు యల్లబోయిన సింహాద్రి ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న సామాజిక సేవా కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్ బుద్దా సంతోష్ బొల్లం అశోక్,వినయ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరి మల్లయ్య మండల అధ్యక్షుడు ఎడవల్లి అరుణ్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు పి మధు మంద కాంతయ్య సాయి శ్రీను నవీన్ కార్తీక్ చింటూ సైదులు వెంకన్న రాము సతీష్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసనం



*నేరేడుచర్ల నవంబర్ 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నాలుగవ వార్డులోని అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు గురువారం అన్నప్రాసనం ,దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ నాలుగవవార్డ్ కౌన్సిలర్ భాష ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ అంగన్వాడి స్కూల్ టీచర్ పాపమ్మ మైనార్టీ నాయకులు జానీ పాషా తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## నిర్ణి త గడువులోగా డాటా ఎంట్రీ పనులు పూర్తి చేయాలి

*.త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని 32 గ్రామపంచాయతీలో ఈ నెల 9 నుండి 18 వరకు నిర్వహించిన సమగ్ర కుటుంబ కుల గనన ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ పనులను నిర్ణిత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా అదన పు కలెక్టర్( రెవెన్యూ)జె శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రానికి వచ్చిన ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డాటా ఎంట్రీ పని వివరాలను ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, తహసిల్దార్ గాజుల ప్రమీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని 13,760ఇండ్ల వివరాలను114 ఈబి ల ద్వారా 10మంది పర్యవేక్షకుల ఆధ్వర్యంలో సేకరించిన వివరాలను సుమారు 80 మంది ఆపరేటర్లు 9వేల దరఖాస్తులను డాటా ఎంట్రీ చేసినట్లు తెలిపారు. డాటా ఎంట్రీ సమయంలో ఆపరేటర్లు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన పర్యవేక్షణ ఉండాలన్నారు.వారి వెంట ఏ ఎస్ ఓ దివ్యా రెడ్డి, ఏపీ ఓ శ్యామల, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్ తదితరులున్నారు. కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల పరిశీలన. స్థానిక తెలంగాణ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజనంతోపాటు విద్యార్థులకు, అవసరమైన మౌలిక వసతులు కల్పన, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పై పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, అందుకు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా నియమించి కూరగాయలు, వంట సరుకులను తాజాగా ఎప్పటికప్పుడు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ రవినాయక్,